Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 48
గురువారం,
జూలై,27,2023
పేజీలు - 8 వెల- రూ 5 : 00
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

## ఈ నెల 30న కొల్లాపూర్‌లో కాంగ్రెస్ సభ..

మహబూబ్ నగర్: కాంగ్రెస్ శ్రేణులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొల్లాపూర్ బహిరంగ సభ ఈ నెల 30వ తేదీన జరగనుంది. మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎంపీపీలు మెగా రెడ్డి, కిచ్చారెడ్డి తదితరులు కాంగ్రెస్ పా ర్టీలో చేరుతున్న నేపథ్యంలో ఈ సభను నిర్వహించేందుకు నిర్ణయించారు.

ఈ నెల 21వ తేదీన జరగవలసిన ఈ సభ వర్షాలు, తదితర కారణాలవల్ల వాయిదా పడిన విషయం పాఠకులకు విదితమే. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆలస్యం చేయడం సరికాదు అని భావించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సభా నిర్వహణకు ఆమోదం తెలిపింది.ఈ మేరకు పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తనయుడు రాజేష్ రెడ్డి, ఖిల్లా ఘన్పూర్ సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, కౌన్సిలర్ బాలస్వామి తదితరులు హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రేతో సమావేశం అయ్యారు.

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## విమానం మెట్లు ఎక్కుతూ జారిపడ్డ జో బైడెన్

న్యూఢిల్లీ, : కొంతకాలం క్రితం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ఎయిర్ ఫోర్స్ వన్ విమానం మెట్లు ఎక్కుతూ జారిపడ్డారు. ఈ విధంగా మూడుసార్లు పడిపోయారు. తరువాత రెయిలింగ్‌ను పట్టుకుని లేచి విమానంలోకి ఎలాగోలా ఎక్కేశారు. గత నెలలో జరిగిన గ్రాడ్యుయేషన్ వేడుకలోనూ ఇలానే జరిగింది. అయితే బైడెన్ ఇలా పడిపోవడం ఆయకు పలు సమస్యలు తెచ్చిపెడుతోంది.

## భద్రాచలం వద్ద 47 అడుగులు దాటి ప్రవాహం..!

భద్రాద్రి జిల్లా జూలై, 26: గోదావరి నది మహోగ్ర రూపం దాలుస్తున్నది. భారీ వర్షాలకు పరీవాహక ప్రాంతాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం వద్ద గోదావరి 48 అడుగుల మేర ప్రవహిస్తున్నది. మధ్యాహ్నం 44 అడుగులు దాటగా.. అధికారులు తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 48 అడుగులకు చేరితో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# మహోగ్ర గోదావరి..

## 29న హైదరాబాద్‌కు అమిత్ షా

హైదరాబాద్, జూలై, 26: తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ హైకమాండ్ పావులు కదుపుతోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ చేసిన పొరపాట్లను సరిదిద్దుకుని.. ఎన్నికలకు వెళ్లాలని కమలనాథులు భావిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో, జిల్లా కమిటీల్లో ఎలాంటి మార్పులు చేయవద్దని పార్టీ రాష్ట్ర సారథి కిషన్ రెడ్డికి పార్టీ హైకమాం డ్ సూచించింది. ఎన్నికలను ఎదుర్కొనేందుకు అవసరమైన కమిటీలు వేయాలని భావిస్తున్నారు. ప్రచార కమిటీ, మ్యానిఫేస్టో కమిటీ, సోషల్ మీడియా కమిటీ, ప్రచార సభల కమిటీ ఇలా 22 కమిటీల ను త్వరలోనే ప్రకటించనున్నారు. పోటీ ఎక్కువగా లేని నియోజకవర్గాల్లో ఎన్నికల పనులు ప్రారంభించుకోవాలని ఇప్పటికే సంకేతాలిచ్చారు.

## ములుగులో ముత్యంధార జలపాతం సందర్శనకు వెళ్లి..

# చిక్కుకున్న పర్యాటకులు..!

### పర్యాటకులను రక్షించేందుకు చర్యలు : మంత్రి సత్యవతి

ములుగు జిల్లాల్లో అటవీ ప్రాంతంలో పర్యాటకులు చిక్కుకుపోయారు. బుధవారం ఉదయం పర్యాటకులు వీరభద్రవరం గ్రామ శివారులోని ముత్యంధార జలపాతం సందర్శనకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తున్న సమయంలో మార్గంమధ్యలో ఉన్న వాగు ఉప్పొంగింది. వాగు పొంగడంతో పర్యాటకులు అటవీ ప్రాంతంలోనే చిక్కుకుపోయారు. దాదాపు 50 నుంచి 70 మంది పర్యాటకులు చిక్కుకున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న అధికారులు పర్యాటకులను రక్షించేందుకు చర్యలు చేపట్టారు. ఎస్పీ గౌష్ ఆలం ఎన్డీఆర్ఎఫ్ బలగాలను అప్రమత్తం చేశారు.ఎన్డీఆర్ఎఫ్ బలగాలు సంఘటనా స్థలానికి బయలుదేరాయి. మరో వైపు అటవీ ప్రాంతంలో చిక్కుకుపోయిన పర్యాటకులతో ఎస్పీ మాట్లాడారు. ఎట్టిపరిస్థితుల్లో వాగు దాటేందుకు ప్రయత్నించొద్దని సూచించారు. రెస్క్యూ బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుంటాయని, అప్పటి వరకు ఎత్తయిన ప్రదేశంలో ఉండాలని ఆదేశించారు. మొబైల్‌లో బ్యాటరీ ఉండేలా చూసుకోవాలన్నారు. ఎవరూ దిగులుపడొద్దని మనోధైర్యంతో ఉండాలన్నారు. ఆహార పదార్థాలతో పాటు ఇతర రెస్క్యూ పరికరాలను పంపుతున్నామని, అప్పటి వరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వీరభద్రవరం గ్రామంలో జలపాతాన్ని చూసేందుకు వెళ్లి చిక్కుకుపోయిన పర్యాటకులను చర్యలు చేపట్టినట్లు మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి మాట్లాడారు. వరద ధాటికి అడవిలో చిక్కుకున్న పర్యాటకులను గ్రామానికి చేర్చేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. డీఆర్ఎఫ్ బృందాలతో పాటు పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సంఘటనా స్థలానికి తరలించి రక్షించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రికి అధికారులు వివరించారు.

# భారీ వర్షాల పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

(రామ కిష్టయ్య సంగన భట్ల)

జగిత్యాల జూలై 26 (ప్రజా మంటలు బ్యూరో): వర్షాల వలన జిల్లాలో ఏ ఒక్క ప్రాణ నష్టం వాటిల్లకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి, రాష్ట్ర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా టెలీ కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న వర్షాల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండేవిధంగా గ్రామాలు, పట్టణాల్లో విస్తృత టామ్ టామ్ నిర్వహించాలని పంచాయతీ, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. చెరువులు, కుంటలల్లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నీటి ప్రవాహం పెరిగినపుడు ఆయా ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. రోడ్లు, వంతెనలు, తక్కువ ఎత్తు గల కల్వర్టు ప్రాంతాలలో వర్షం నీటి ప్రవాహాలను పరిశీలిస్తూ, అధిక నీటి ప్రవాహంలో ఎవరు కూడా వెళ్లకుండా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సిబ్బంది పర్యవేక్షించాలని, ఎలాంటి పరిస్థితులనైన ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా పంచాయతీ అధికారి ని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ పోల్స్, వైర్లు, లూజ్ వైర్లను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇళ్లల్లో షార్ట్ సర్క్యూట్ జరుగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వ్యవసాయ పనులకు వెళ్ళే వారికి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా తెలియపరచాలని అన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఎవరూ కూడా బయటికి రావద్దని తెలియపర చాలని అన్నారు. విద్యా సంస్థలు, వసతి గృహాలలోని విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వర్షాల వలన దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నిరంతర శానిటేషన్ నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబల కుండా పనులు చేపట్టాలని అన్నారు. ప్రతీ ఒక్కరు వేడి చేసి చల్లార్చిన నీటిని వడబోసి తాగాలని అన్నారు. వర్షాల వలన ఏమైనా సహకారం, సమాచారాన్ని తెలుసుకునేందుకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నేం. 08724 222557 ను సంప్రదించాలని తెలిపారు. ఎస్పీ ఏ.భాస్కర్ మాట్లాడుతూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తం ఉందని, గ్రామాలలోని లోతట్టు, నీటి పరివాహక ప్రాంతాలలో గస్తీ ఉంటుందని తెలిపారు. తక్షణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు నర్సింహ మూర్తి, రాజేశ్వర్, డీ ఆర్ డీ ఓ లక్ష్మి నారాయణ, డీ పీ ఓ దేవరాజ్, ఇరిగేషన్ ఎస్ఈ అశోక్, పంచాయతీ, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొలువుల జాతర..

### 1,520 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

తెలంగాణలో 1520 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో ఈ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఈ మేరకు వైద్యారోగ్యశాఖ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) పోస్టుల కోసం బోర్డు వెబ్‌సైట్ mhsrb.telangana.gov.inవెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.ఆగస్టు 25 ఉదయం 10. 30 గంటల నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు పేర్కొంది. సెప్టెంబర్ 19 సాయంత్రం 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపింది. హెల్త్ అండ్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో జాబ్ మేళా కొనసాగుతుందంటూ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ పరిధిలో 1,520 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ విడుదల చేసిందన్న ఆయన.. ఆశావహులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్రంపై విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు

### అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు అనుమతి ఇచ్చిన స్పీకర్

న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11వ తేదీన ముగియనున్న విషయం తెలిసిందే. ఇక ఇవాళ లోక్‌సభలో విపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు కేవలం 13 రోజులు(వర్కింగ్ డేస్) మాత్రమే ఉన్నాయి. అయితే పద్ధతి ప్రకారం అవిశ్వాస తీర్మానంపై చర్చను షెడ్యూల్ చేసేందుకు లోక్‌సభ స్పీకర్ 10 రోజులు సమయాన్ని తీసుకునే వీలుంది. బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గగోయ్.. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. సుమారు 50 మంది ఎంపీలు ఆ నోటీసులపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. ఇవాళ లోక్‌సభ, రాజ్యసభల్లోనూ మణిపూర్ అంశంపై రభస కొనసాగింది. రెండు సభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

## కాంగ్రెస్‌కు కలసి వస్తున్న

# కరెంట్

## సవాళ్లతో బిఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి?

### సోదిలో లేకుండా పోతోన్న బిజెపి!

హైదరాబాద్,జూలై, 26 : తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మొనని వరకు బిజెపి మేమే అనే స్థాయి నుంచి ఇప్పుడు..కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య వార్ఆ రాజకీయాలు నడుస్తున్నాయి. ప్రజలు కూడా ఈ రెండు పార్టీల గురించే చర్చిస్తున్నాయి. అంతే తప్ప బిజెపిని పెద్దగా పట్టించుకోవడం లేదు. ధాన్యం సేకరణ అంశంపై ప్రతీ సారి బిజేపీ వర్సెస్ బీఆర్ఎస్ అనే యుద్ధం జరిగేది. ఇందులో కాంగ్రెస్ అనే మాటే వినిపించేది కాదు. మోదీ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించారని.. అవమానించారని బీఆర్ఎస్ ధర్నాలు చేసేది. కేంద్రంలో తీసుకునే ప్రతీ నిర్ణయానికి విరుద్ధంగా తెలంగాణలో ధర్నాలు చేసి..బీజేపీపై యుద్ధం ప్రకటించేది. ఇలా రెండుపార్టీల మధ్య వార్ ..

గత రెండు, మూడేళ్ల నుంచి సాగుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మూడో స్థానంలోనే ఉండేది. అసలు సోదిలో లేదనుకున్న పార్టీ సడన్‌గా ముందుకు వచ్చింది. బిజెపి స్థానంలోకి దూసుకు వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు బిఆర్ఎస్ టార్గెట్ అయ్యింది. రేవంత్ రెడ్డి ఏమన్నాడో తెలియదు కానీ..మూడు గంటల కరెంట్ నినాదం కాంగ్రెస్‌దని అధికార బిజెపి ఊరూవాడా చాటిచెబుతోంది.

## ఆటంకాలు ఎందుకో తెలుసా? తట్టుకొని నిలబడటానికే !!

తాకిన కాలికే దెబ్బలు తాకుతయ్
ఎందుకో తెలుసా?
ధైర్యంగా ఉండేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.

బాధల్లో ఉన్నప్పుడే బాధలు ఎదురైతయ్
ఎందుకో తెలుసా? ఎదుర్కొనేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.

కష్టాల్లో ఉన్నప్పుడే కష్టాలు అత్తయ్
ఎందుకో తెలుసా? నిలదొక్కుకునేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.

ఇబ్బందులున్నప్పుడే ఇబ్బందు లత్తయ్
ఎందుకో తెలుసా? నిలదొక్కుకునేతందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం..

ఆపదల్లో ఉన్నప్పుడే ఆపదలు వస్తయ్
ఎందుకో తెలుసా? ముందుకు పోయేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.

బియ్యం ఇంట్లో లేనప్పుడే ఆకలి ఎక్కువైద్ది
ఎందుకో తెలుసా? భాద్యతలు గుర్తు చేసేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.

పడవ మునిగిందని పయనం ఆగదు,
విమానం కూలిందని గమ్యం ఆగదు..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.

ప్రమాదం జరిగిందని పయనం ఆగదు
మరణమున్నదని జననం ఆగదు..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.

ఇలా జరగటం సహజం
అగిపోక సాగిపోవుట ధర్మం.
అప్పుడే ఈ జన్మకు శుభం.

రచన: అనపురం రమేశ్, 9652404970, మాణిక్యాపూర్

## 15వ వార్డులో చాయ్ పే చర్చలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

జగిత్యాల జులై 26 (ప్రజామంటలు):
పట్టణంలోని 15వ వార్డులో స్థానికులతో కలిసి చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొని వార్డులోని పలు సమస్యలు తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, పురెళ్ళ ప్రశాంత్, నలువల అశోక్, ఎర్రోజు అశోక్, మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### - వర్షప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల జులై 26 (ప్రజామంటలు)
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఎస్పీ భాస్కర్ ఆదేశించారు. జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు.ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కమ్మనురు బ్రిడ్జి వద్ద గోదావరి యొక్క నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం బీర్పూర్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - ఆస్తి, ప్రాణ నష్టం, జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### - సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి - మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

జనగామ జూలై 26 (ప్రజామంటలు):
జనగామ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలందించాలన్నారు. జిల్లాలో వంతెనలు, రహదారులు, దెబ్బతినకుండా పంచాయతీరాజ్, రోడ్ల భవనాల శాఖ, నేషనల్ హైవే సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో రిజర్వాయర్లు, చెరువులకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు, నష్టాలు లేవని తెలిపారు. విద్యుత్ అంతరాయం, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో, మున్సిపల్ లో ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రత పాటిస్తూ డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని తద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మిక సిబ్బంది పెంచి ఏలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ, బిసి, తదితర అన్ని సంక్షేమ హాస్టల్ ల లో పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని ఎలాంటి ఇబ్బందికర పరిస్తితులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్లు, రోడ్లు, భవనాలు, వంతెనలు, నష్టపోయిన పంట వివరాలు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నివేదిక సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ఇంటింటి సర్వే నిర్వహించి వారికి తగిన మందులు సూచనలు ఇవ్వాలని గ్రామస్థాయిలో ఎన్ఎం, ఆశ ఇతర వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన అన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు , ఆస్తి పశువుల ప్రాణ నష్టం వివరాలు సిద్ధం చేయాలని జిల్లాలో ఎక్కడెక్కడ వంతెనలు రోడ్ల నిర్మాణం కోసం శాశ్వత పరిష్కారం కోసం మంత్రిగారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. అనంతరం చెంపక్ హిల్స్ లోని మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసి హెచ్) ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని సాధారణ ప్రసవాల ప్రోత్సాహకం, కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు ప్రభుత్వం కల్పించిందని వాటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రసవించిన వారికి కెసిఆర్ కిట్లను పంపిణీ చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఒకే రోజు అత్యధిక డెలివరీలు చేసి రోగులకు వైద్య సేవలు అందించిన వైద్యులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రతి అడుగు ప్రతి పని ప్రజా సంక్షేమం కోసమేరాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టం

జనగామ జూలై 26 (ప్రజామంటలు):
కాంగ్రెస్ ప్రతి అడుగు చేసే ప్రతి పని ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోని ముందుకు సాగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టం అన్నారు. జనగామ జిల్లా కేంద్రం లయన్స్ క్లబ్ లో జనగామ నియోకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ అధ్యక్షతన జరిగిన జనగామ జిల్లా సోషల్ మీడియా సమావేశం మీడియా కోఆర్డినేటర్ రాపోలు పృద్వి కలిసి ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని దాంట్లో సోషల్ మీడియా డిపార్ట్మెంట్ కీలకపాత్ర వహించి ప్రతి సమాచారాన్ని ప్రజలకు చేరవేసే విధంగా పాటుపడాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలన ప్రజలకు వివరించాలన్నారు.స్థానిక సమస్యల మీద పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు యువతకు మహిళలకు పథకాలు నెరవేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలని అభివర్ణించారు.5 వందలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల సాయం, రైతులకు, కౌలు రైతులకు, ఎకరాకు రూ. 15000 పెట్టుబడి సాయం,రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, అమరుల తల్లిదండ్రులకు రూ. 25 వేల పెన్షన్ అమరుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం, భూమి లేని నిరుపేదలకు ప్రతి ఏడాది రూ. 12 వేలు, ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదికే 2 లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం రూ. 5 లక్షల వరకు ఉచిత చికిత్స, వెనుకబడిన వర్గాల పైబడిన విద్యార్థినిలకు ఫీజు రియంబర్స్మెంట్ ఉచిత బస్సు సౌకర్యం, ఎలక్ట్రిక్ స్కూటీ (మహిళలకు),ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే ఇద్దరికీ కనిస పెన్షన్ 5వేలు,వృద్ధులకు వికలాంగులు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు చేనేతలకు గౌడన్న లకు 4 వేలు పెన్షన్ అమలు చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేసే

విధంగా మనమందరం సైనికులు వలె ఒకతాటి పైన ఉంటూ ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి రాపోలు రామ్మూర్తి, జనగామ పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటే శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, కొడం శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర కర్ణాకర్, జనగామ పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ బోలికొండ నర్సింహ, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, బక్క ప్రవర్ధన్, గాజుల రాజు, మోటే మల్లేష్,పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కో –ఆర్డినేటర్లు జోగు అనిల్, నక్క యాకస్వామి, పాలకుర్తి, కొడకండ్ల, పెద్దవంగర, దేవరుప్పుల మండలాల సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ కొండ శ్రీను,బత్తుల వెంకన్న,ఎరుకలి సమ్మయ్య గౌడ్, గానుపాక ప్రదీప్ , వివిధ గ్రామాల సోషల్ మీడియా కో–అర్డినేటర్స్ అశోక్, నర్సింహ,సాయి,విష్ణు, బానోత్ నవీన్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాయి కృష్ణ, చిల్పూర్ చేతల్లి రజాక్, ధర్మసాగర్ బోడ కుమార్, నాగబంది సంతోష్, చిమ్ముల రాజేష్ రెడ్డి, కందుకూరి శ్రీకాంత్, వివిధ గ్రామాల సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల కార్డుల కొరకు పాత పద్ధతినే కొనసాగించాలి

జనగామ జూలై 26 (ప్రజామంటలు)
ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు కార్డు ఇవ్వడానికి సభ్యునికి తంబ్ ఇంప్రెషన్ పెట్టాలని ఆలోచన విధానాన్ని మానుకోవాలని, కార్డు పొందడానికి పాత పద్ధతినే కొనసాగించాలని భవన నిర్మాణ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుగోని ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం గబ్బెట గోపాల్ రెడ్డి భవన్‌లో భవన నిర్మాణ సంఘం జిల్లా స్థాయి సమావేశం ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సమస్యలు అన్ని వెంటనే తక్షణమే పరిష్కరించాలని, మ్యాండేడ్ ఫారాలు నింపి పంపిన, గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, అందరికీ డబ్బులు వెంటనే మంజూరు చేయాలని ప్రవీణ్ కోరారు.నేటి ఆర్థిక రాజకీయ పరిస్థితుల్లో సామాజిక కోణాన్ని ఆర్థిక రాజకీయ పరిస్థితుల్లో సామాజిక కోణాన్ని దృష్టిలో పెట్టుకుని భవన్ నిర్మాణ కార్మికుల యొక్క స్థితిగతుల్ని అర్థం చేసుకొని 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి నెలకు 5 వేలు రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డ్స్ డబుల్ బెడ్ రూమ్ ల వంటి సౌకర్యాలు కల్పించాలని, అలాగే ప్రభుత్వం అంద అందచేస్తున్న సంక్షేమ పథకాలు సహృదయంతో ఆలోచన చేసి పెళ్లి, ప్రసూతికి ఇస్తున్న 30 వేల రూపాయలకు బదులుగా కళ్యాణ లక్ష్మి మాదిరిగా ఒక లక్ష 16 వేల రూపాయలు, సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికునికి భీమా కింద 10 లక్షల రూపాయలకు పెంచాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,నేడు భవన నిర్మాణ కార్మికులు తమ రెండు రెక్కల మీద ఆధారపడి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, వారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, శ్రమ చేత ఎన్నో ఆఫీసులు ప్రాజెక్టులు ఎన్నో గృహాలు నిర్మిస్తున్న కార్మికుల శ్రమను వారి కుటుంబ పోషణ దృష్టిలో ఉంచుకొని వారిని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని మారగోని ప్రవీన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమస్యల సాధన కోసం భవన నిర్మాణ కార్మికులు సంఘటితంగా ఏకమై ఏఐటియూ సి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘ గౌరవ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రాజారెడ్డి మాట్లాడుతూ.... ఎంతో చైతన్యం ఉన్న జనగమ జిల్లాలో నేటికీ కార్మికుల పరిస్థితులు అగాధంగా ఉన్నాయని, ఆదుకోవడం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని, కార్మిక బందు ఏర్పాటు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని, జనగామ జిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వారందరికీ వెంటనే డబ్బులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల రాములు, పాకాల స్వామి, తేజావత్ విజయ, మాలోతు సీతారాం, గొలనుకొండ నాగరాజు, దేవరాజుల కనకయ్య, తూడి రేణు బాబు, కొట్టే రజిత, చింతల స్వరూప, రామెళ్ళ ఇలయ్య, జి సామ్యూల్, తల సురేష్ , ఎర్ర సాంబరాజు, సుదర్శన్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కింద పండ్ల చెట్ల పెంపకానికి సబ్సిడీ ఏఈఓ శ్యాం

ఇబ్రహీంపట్నం జూలై 26 (ప్రజామంటలు)
మండల పరిధిలోని వర్ష కొండ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద సబ్సిడీలతో వచ్చే పండ్ల చెట్ల గురించి రైతులకు వివరించిన ఏ ఈ ఓ శ్యామ్. ఉపాధి హామీ పథకం కింద పామ్ ఆయిల్, మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, సీతాఫలం, సపోట, ఆపిల్ బెర్, జీడి పప్పు, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, మునగ తోటలు పెట్టుకోవడానికి సబ్సిడీ కలదు. మరియు గట్ల పైన జామ, కొబ్బరి, అల్ల నేరేడు, సీతాఫలం, చింత పెట్టుకోవడానికి అవకాశం కలదు. డ్రిప్ కూడా సబ్సిడీలో ఇవ్వబడును. 3 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు ఇవ్వబడును. 5 ఎకరాలలోపు భూమి కలిగి ఉండి, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉండాలి.పండ్ల తోటల పెంపకం పై ఆసక్తి గలవారు 1) ఆధార్ కార్డు 2)జాబ్ కార్డు 3) బ్యాంక్ ఖాతా 4) పట్టా పాస్ బుక్.... తీసుకొని వచ్చి గ్రామపంచాయతీ కార్యదర్శి ఇవ్వాలి అని ఏఈఓ శ్యాం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం. ఉపసర్పంచ్ మంగిలి పెళ్లి లక్ష్మణ్. ఎంపీటీసీ పొనుకంటి చిన్న వెంకటి. కార్యదర్శి రాకేష్. వార్డు నెంబర్స్ రమేష్.దశ గౌడ్. రైతులు దోమకొండ చిన్న రాజన్న. ఆనంద్. శంకర్. అంగన్వాడీ టీచర్స్. ఆశ వర్కర్. బి ఎల్ వోలు పాల్గొన్నారు.

## నేటికి 60 సం.లు పూర్తయిన శ్రీ రాంసాగర్ ప్రాజెక్ట్

### - మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం

జగిత్యాల జులై 26 (ప్రజామంటలు)
తెలంగాణ రైతాంగానికి చేయూతనిచ్చే జీవనాధార ప్రాజెక్ట్ సుమారు 20 లక్షల ఏకరాలకు సాగు, త్రాగు నీరు అందించే శ్రీ రాంసాగర్ ప్రాజెక్ట్ నేటికీ 60 సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రాజెక్ట్ శంకుస్థాపన చేసిన, స్వర్గీయ ప్రధాని జవహర్ లల్ నెహ్రూ మరియు అట్టి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి పూర్తి చేసి ప్రారంభించిన స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ కి, పట్ట బద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యం లో స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కి మరియు స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ టిపిసిసి మెంబర్ గిరి నాగభూషణం, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా. జగిత్యాల మున్సిపల్ ఎక్స్ కౌన్సిలర్స్, మునిరుదిన్ మున్న, గాజులు రాజేందర్, రమేష్ రావు, పులి రాము. దయ్యాల శంకర్, వైశ్యుల అధ్యక్షుడు కమటాల శ్రీను తదిదరులు పాల్గొన్నారు.

## అల్లిపూర్ లోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను సందర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

రాయికల్ జులై 26 (ప్రజామంటలు)
మండలంలోని అల్లిపూర్ గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలురుల పాఠశాలను సందర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ అల్లిపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలురుల పాఠశాల ఎంతో దయనీయస్థితిలో ఉందని పేర్కొన్నారు. ఈ వర్షాలకు బిల్డింగ్ మొత్తం ఉరుస్తూ ప్రతి గదిలో ఉరుస్తూ నీటిమయం అవుతున్నాయి. విద్యార్థులు నిద్రాహారాలు మానేసి బిక్కుబిక్కుమంటు భయపడుకుంటూ గడపవలసిన పరిస్థితి నెలకొన్నట్టు తెలిపారు. స్కూలుకు కాంపౌండ్ వాల్ సరిగా లేకపోవడం వల్ల రాత్రులు పాములు తేళ్లు వంటి విషపూరితమైన ప్రాణులు రావడం వల్ల పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారు. టాయిలెట్లు సరిగ్గా లేకపోవడం అరా కొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తినడానికి చదువుకోవడానికి పడుకోవడానికి ఒకే గది ఉండడం వారి సామాన్లు భద్రపరుచుకోవడానికి సరైన స్థలం లేక ఒకే గదిలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అపరిశుభ్రమైన వంటగది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భోజనశాల సరిగ్గా లేకపోవడం వల్ల ఆరుబయట కూర్చొని తినవలసిన పరిస్థితి నెలకొందన్నారు. దీనిపైన అధికారులు మరియు పాలకులు స్కూలు బాగు చేయిస్తామని చెప్పి గెలిచిన పాలకులు వెంటనే స్పందించి వెంటనే పిల్లలకు కనీస సౌకర్యాలు మెరుగుపరచాలని బిజెపి పార్టీ తరఫున మేము డిమాండ్ చేస్తున్నాం. పిల్లల ఆరోగ్యానికి గాని పిల్లలకు ఏమన్నా అయితే మాత్రం దీనికి కంప్లీట్ గా ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉండాలి

**హుస్నాబాద్ జూలై 26 (ప్రజామంటలు)**

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటూ సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సూచించారు. ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్ళవద్దని విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, వ్యవసాయ, తదితర పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలి, శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్ప ప్రజలు బయటకి వెళ్లకూడదని సూచించారు.

## గొర్ల కాపర్లు భారీ వర్షాల వల్ల జాగ్రత్తగా ఉండాలి

**చిగురుమామిడి జూలై 26 (ప్రజామంటలు):**

గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల గొర్లకు మరియు గొర్ల కాపరులకు ప్రమాదం పొంచి ఉన్న దృష్టి జాగ్రత్తగా ఉండాలని యాదవ హక్కుల పోరాట సమితి యాదవ హక్కుల పోరాట సమితి చిగురుమామిడి మండల అధ్యక్షుడు చంద్రబోయిన పరశు రాం యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. గాలికి కరెంటు వైర్లు తెగిపడతాయి. అలాగే గాలి ఉరుములు పిడుగులు పడే సమయంలో ముఖ్యంగా చెట్ల వద్దకు పోకూడదనీ, ఎందుకంటే గతంలో పిడుగుపాటుకు గురై గోర్లు చనిపోయాయి. అలాగే గొర్ల కాపర్లు కూడా చనిపోయారనీ ఆయన గుర్తు చేశారు. అలాగే వాగులు వరదలు వచ్చేప్పుడు గొర్లను వాటిలో దాటించకూడదని ఆయన తెలిపారు. వర్షం పడేటప్పుడు దొడ్లోనే ఉంచాలి వర్షం ఎలిచాక వాటిని మేతకు తీసుకువెళ్లాలని ఆయన వివరించారు. పై సూచనలను పాటిస్తూ గొర్లకు నష్టం వాటిల్లకుండా చూసు కోవాల్సిన బాధ్యత ఉన్నదని యాదవగొర్ల కాపరులకు మండల అధ్యక్షుడు చంద్రబోయిన పరశు రాం యాదవ్ అన్నారు.

## రాష్ట్ర వ్యాప్త సమ్మె '21వ రోజు'

**గొల్లపల్లి జూలై 26 (ప్రజామంటలు)**

గొల్లపల్లి లోని గ్రామపంచాయతీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగ 21వ రోజు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు మద్దతుగా ధర్మపురి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కస్తూరి సత్యం బిజెపి మండల అధ్యక్షుడు కట్ట మహేష్ మద్దతు తెలిపారు తదుపరి బీఎస్పీ నాయకులు జిపి కార్మికులతో రోడ్డుపై రాస్తారోకోలో పాల్గొన్నారు కార్మికుల డిమాండ్స్ నెరవేర్చాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జంగిలి ఎల్లయ్య, కారోబార్ సాతల్ల మహేష్, మీసాల రాజేశ్వర్, కరోబార్ రాజ్ నాయక్, కారోబార్ పెద్దురి మల్లేష్, కారోబార్ బలే గణేష్ , మరంపెల్లి సంజీవ్, కారోబార్ అశోక్, తడగొండ సురేష్ ఎలక్ట్రీషియన్, ఏనుగుల మహేష్, మామిడిపెల్లి శేఖర్ మరంపెల్లి పోశయ్య, రాజయ్య, భాస్కర్ సాపయి సిబ్బంది సాయి, లక్ష్మి, పోషవ్వ, రాయలింగు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి - సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ భాస్కం

**సారంగాపూర్ జులై 26 (ప్రజామంటలు)**

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరఫున పోలీస్ స్టేషన్లో పచ్చదనాన్ని పెంపొందించడానికి నర్సరీ ని ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం నర్సరీ కావాల్సిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఎస్.ఐ. కి సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీ.ఐ. ఆరిఫ్ అలీ ఖాన్ ఎస్.ఐ. తిరుపతి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ మారను నాపై దుష్ప్రచారం కరీంనగర్ మాజీ ఎం.పి. పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ 26 జులై (ప్రజామంటలు)**

సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చి ఎన్ఎస్యూఐ లో సాధారణ కార్యకర్తగా పని చేస్తూ ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రెసిడెంట్ నుండి అంచలు అంచలుగా ఎదుగుతూ ఉమ్మడి రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడుగా ఎన్ఎస్యూఐ నీ బలోపేతం చేస్తూ యువజన కాంగ్రెస్ మరియు పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ కోసం 35 ఏళ్ళు గా ఎంతో కృషి చేస్తూ%ూ% మార్కెఫెడ్ చైర్మన్ గా, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడుగా ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పాలకులు చేత ఎన్నో అవమానాలకు, పెప్పర్ స్ప్రే దాడిగురై చావు అంచుల వరకూ వెళ్ళిన కూడా అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమకారుడని, బడుగుబలహీన వర్గాల నేతని,నిత్యం తెలంగాణ ప్రజల కోసం మరియు పార్టీ పటిష్టత కోసం పని చేస్తున్నాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి పై ఎప్పటికి అపుడు నిలదీస్తూ ప్రజల తర్పున గొంతుక వినిపిస్తున్న పార్టీలోనే రాజకీయ ప్రత్యర్థులు కుట్రపూరితగా వ్యహరిస్తు ఏ కమిటీలో చోటు కలిగించకపోవడం కాగా పార్టీ మారుతున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. వీటిని తీవ్రంగా ఖండిస్తున్న ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా తెలంగాణ రాష్ట్రంతో పాటు కేంద్రంలో పార్టీని తిరిగి అధికారం లోకి తీసుకు రావడానికి కృషి చేస్తానని, ఈనెల 30వ తారీకు కొల్లాపూర్ లో జరిగే కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పాల్గొనే సభలో ముఖ్య కార్యకర్తగా పాల్గొంటానని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీ వైస్ చైర్మన్ గా తీగల సిద్దుగౌడ్

**జనగామ జూలై 26 (ప్రజామంటలు)**

ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసి వైస్ చైర్మన్ గా జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలము నవాబుపేట గ్రామానికి చెందిన తీగల సిద్దుగౌడ్ నియమితులయ్యారు. గౌడ కుల సంఘాలు పార్టీల వారీగా విడిపోవడంతో అగ్రవర్ణాల పార్టీలు విభజించు పాలించు అనే పద్ధతిలో గౌడ కులస్తులను వాడుకుంటూ.. రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతున్న సందర్భంలో గౌడ కులస్తులందరిని ఏకతాటిపైకి తేవాలనే సంకల్పంతో గోపా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్, గౌరవ అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గౌడ కుల సంఘాలన్నీ ఒక్కటై హన్మకొండలోని హంటర్ రోడ్ లో గల గౌడ హాస్టల్ భవనంలో సమావేశమై చర్చించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీలో గౌడ కుల సంఘాలన్నీ విలీనమయ్యాయి. రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పడ్డ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీలో గౌడ కులస్తులందరూ భాగస్వామ్యమై రానున్న ఎన్నికల్లో బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పడ్డ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీలో వైస్ చైర్మన్ గా తీగల సిద్దుగౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన తీగల సిద్దుగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే, గౌడన్నలు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగేలా ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీ చైర్మన్ బైరీ రవికృష్ణ గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చిర్ర రాజు గౌడ్ లకు తీగల సిద్దుగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేయనున్న ప్రధాని మోదీ

**గొల్లపల్లి జూలై 26 (ప్రజామంటలు)**

గొల్లపల్లి మండల కేంద్రంలో సమావేశంలో మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జులై 27న రాజస్థాన్ రాష్ట్రంలోని శిఖర్ నుండి రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేయనున్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో అన్ని ఫెర్టిలైజర్ షాపుల ముందు ప్రధానమంత్రి లైవ్ కార్యక్రమంలో రైతులు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయలని రైతులకు విజ్ఞప్తి చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా 8.5 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మన్ నిధి యొక్క 14వ విడత రైతుల ఖాతాలలో జమ చేయనన్నారు ఇప్పటివరకు 13 విడతలుగా 2 లక్షల 40 వేల కోట్ల రూపాయలను రైతులకు అందించారన్నారు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నూతనంగా అభివృద్ధి చేసిన సల్ఫర్ పూతతో కూడిన యూరియ (యూరియా గోల్డ్ ను రైతులకు అంకితం చేస్తారు అంటే ఇప్పటివరకు మనకు రండు రకాల యూరియాలు తెలుసు అవి నానో యూరియా మరియు వేపపూత కూడిన యూరియా ఇది మూడో రకం యూరియా సల్ఫర్ నెమ్మదిగా కరుగుతుంది దీని కారణంగా నత్రజని పొలంలో 80% వరకు సమర్థవంతంగా ఉపయోగించబడుతుంది దీనివలన యూరియా ఎక్కువ వాడవలసిన అవసరం ఉండదన్నారు ప్రధానమంత్రి ఇదే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 1.25 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను దేశంలోని రైతు సోదరులకు అంకితం చేయనున్నారు కిసాన్ సమృద్ధి కేంద్రాలలో రైతులకు విత్తనాలు పురుగుమందులు పంటలకు వ్యాధులకు సంబంధించిన పరీక్షలు ప్రభుత్వ వివిధ రైతు సంక్షేమ పథకాలను రైతులను ఎలా సద్వినియోగం అందుబాటులో ఉంటుందన్నారు.

## గుండె పోటుతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి రూ. 42,000 ఆర్థిక చేయూత

**జగిత్యాల జూలై 26 (ప్రజామంటలు)**

స్థానిక కృష్ణానగర్ కి చెందిన "విశ్వనాళ్ళ సంతోష్" గుండెపోటుతో చనిపోవడం జరిగింది, అతనికి భార్య మరియు ముగ్గురు చిన్న పిల్లలు (10, 9, 6 సం.లు) మరియు తల్లి వుంది, కేవలం ఇతను ఒక్కడే చిన్న చిన్న పనులు చేసి సంపాదిస్తేనే కుటుంబం గడిచేది. సంపాదించే కుటుంబ పెద్ద అనారోగ్యం పాలవడంతో కుటుంబం దిక్కు తోచని పరిస్థితులలో వుంది. వారిది అద్దె ఇళ్లు కావున ఈ 12 రోజుల దినకర్మల కొరకు స్మశాన వాటికలోని వసతి లోనే వుంటున్నారు. కౌన్సిలర్ అబ్బాయి పులి శ్రీధర్ ద్వారా ఈ విషయం తెలుసుకొని, స్వామి దయతో ఈ రోజు శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల తరపున భక్తుల సహకారంతో ఈ కుటుంబానికి అండగా నిలబడడానికి 42,000 రూపాయలతో ఆర్థిక సహకారాన్ని అందించడానికి ముందుకు రావడం జరిగింది. ఈ కుటుంబానికి ప్రతినెలా నిత్యావసర సరుకులతో కూడిన అమృత కలశము మరియు ముగ్గురు పిల్లల చదువుల భాధ్యతను పూర్తిగా తీసుకోవడం జరుగుతుంది. ఇట్టి సేవా కార్యక్రమంలో సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, కోటగిరి మహేందర్, అర్వపేల్లి ఆనంద్, అనంతుల అశోక్, సామల్ల ప్రణీత్, సింధు మరియు పులి శ్రీధర్ పాల్గొన్నారు.

## బీసీలకు విద్యా, ఉద్యోగావకాశాల్లో రిజర్వేషన్లు పెంచాలి

### - రెడ్డి అయి ఉండి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బీసీల పక్షాన మాట్లాడారు మీడియాతో ముదిరాజ్ సంఘ నాయకులు

**సికింద్రాబాద్ జూలై 26 (ప్రజామంటలు)**

జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నేటి సమాజంలోని రిజర్వేషన్ల లోని అసమానతల గురించి వాస్తవాలను నిర్మోహమాటంగా చెప్పడం అభినందనీయమని ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అల్లందుర్గం సురేశ్, ఆలిండియా కోలి ( ముదిరాజ్) సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ.... ఓ రెడ్డి బిడ్డ అయి ఉండి, జీవన్ రెడ్డి బీసీల పక్షాన ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడటం గొప్ప విషయమని, మిగితా రాజకీయ నేతలు జీవన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కేవలం 5 శాతం ఉన్న రెడ్డిలకు 10 శాతం రిజర్వేషన్లు ఉంటే, 60 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 25 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయని, ఇదేమి సమానత్వం అని, మంత్రుల్లో రెడ్డి, వెలమలు మాత్రమే ఎక్కువగా ఉన్నారని, బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలని జీవన్ రెడ్డి పిలుపు నివ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. బీసీ గ్రూప్ లో 100కు పైగా కులాలు ఉంటే కేవలం 23 మంది మాత్రమే ఎమ్మెల్యేలున్నారని, అది కూడ ముదిరాజ్ లకు ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా ఎక్కువగా ఉందని, విద్య, ఉద్యోగాల్లో 40 శాతం రిజర్వేషన్లు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెడతామనడం అభినందనీయమన్నారు. నిజాం పాలనకు ఎదురొడ్డి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో కలపడానికి ముందుండి పోరాటం చేసింది ముదిరాజ్ లని వారు గుర్తు చేశారు. బీసీ లో సగం జనాభా ముదిరాజ్ లదే అని అన్నారు.

ప్రత్యేక తెలంగాణ సాధనలో కూడ తమ పాత్ర ఎంతో ఉందన్నారు. రాజ్యాధికారం మాట అటుంచి, కనీసం విద్యా, ఉద్యోగాల్లో అవకాశాలు లేకుండా పోయాయన్నారు. అసెంబ్లీలో కూడ జీవన్ రెడ్డి ముదిరాజ్ ల పక్షాన మాట్లాడటం చాలా గొప్ప విషయమని, ముదిరాజ్ నేతలే మాట్లాడలేని ప్రస్తుత పరిస్థితుల్లో తమ గురించి బీసీలు, ముదిరాజ్ ల వెనకబాటుతనం గురించి ఓ రెడ్డి నాయకుడు మాట్లాడటం గ్రేట్ అని అన్నారు.

## నిత్య జన గణ మన గీతాలాపనలో పాల్గొన్న పులి వేషధారణలో ఉన్న యువకులు

**కొడిమ్యాల జూలై 26 (ప్రజామంటలు)**

కొడిమ్యాల అంగడి బజార్ లో గత ఐదు సంవత్సరాల నుండి రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య జాతీయ గీతాలాపనలో ఈ రోజున మొహరం పండగలో భాగంగా పులి వేషధారణలో ఉన్న యువకులు నిత్య జనగణమన ఆలాపనలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలాపించి వారి దేశభక్తిని చాటుకున్నారు.

## కుమ్మరి కులస్తులు చట్టసభల్లో అడుగు పెట్టాలి

**జనగామ జూలై 26 (ప్రజామంటలు)**

తెలంగాణ రాష్ట్రంలో 14 లక్షల జనాభా ఉన్న కుమ్మరి కులస్తులు ఏ ఒక్కరు కూడా చట్టసభల్లో అడుగు పెట్టలేదని, రాజకీయంగా ఎదిగినప్పుడే హక్కులను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం అవుతారని తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం కన్వీనర్ జిల్లా ఇంచార్జ్ ఏనుగుతల యాదగిరి అన్నారు. మంగళవారం జనగామలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం జనగామ నియోజకవర్గ కన్వీనర్ నాంపల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లో బీసీ సామాజిక వర్గం చెందిన కుమ్మర్ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బిజెపి రాష్ట్ర నాయకులు, అకారపు మోహన్ కి వరంగల్ తూర్పు నియోజకవర్గం టికెట్ కేటాయించాలని రాష్ట్ర బిజెపి పార్టీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి తెలంగాణ సంఘం1355/07 రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాయర ఉపేందర్, జిల్లా కన్వీనర్ రాయరాపు నాగరాజు, జిల్లా కార్యదర్శి వంగపల్లి కుమార్, నర్మెట మండల అధ్యక్షుడు కొనే రాజు, మండల యూత్ అధ్యక్షుడు కొన్ని సురేష్ పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెలో గ్రామ పంచాయతి సిబ్బంది మరియు కారోబార్ బిల్ కలెక్టర్లు...

**చిగురుమామిడి జూలై 26 (ప్రజామంటలు):**

చిగురుమామిడి మండల కేంద్రము లో నిరవధిక సమ్మెలో పాల్గొన్న గ్రామ పంచాయతి సిబ్బంది మరియు కారోబార్ బిల్ కలెక్టర్ సమస్యలపై గత 21 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి 51వ జివోను రద్దు చేసి కనీస వేతనం 19500 రూపాయాలు అందరి సిబ్బందికి ప్రభుత్వ ఖజానా నుండి నేరుగా సిబ్బంది మొక్క బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని తోలగించి ఏవరి కేటగిరిల వారిగా వారికి హెూదాలు కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాదవశాత్తు ఎవరయినా మరణించినట్లయితే ప్రభుత్యమే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కారోబార్లకు మరియు బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలనీ చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం గ్రామ పంచాయతి సిబ్బంది సమస్యలు పరిష్కరించే వరకు సమ్మే కొనసాగిస్తామని తెలుపారు. ఈ సమ్మెలో తెలంగాణ గ్రామ పంచాయతి కరోభార్ సిబ్బంది యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బింగి గణేష్ మండల అధ్యక్షులు వేల్పుల రాములు, జిల్లా అధ్యక్షులు మారెల్ల రాజేష్, కరోభార్లు, శంకర చారీ శంకర్ బాబు, సాంబయ్య, రాజేశం, అనిల్, జయ అందరూ ఈ సమ్మెలో పాల్గొన్నారు.

# దేశ హితం కోసమే ఉమ్మడి పౌరస్మృతి!

ఉమ్మడి పౌరస్మృతి అనగానే రాజకీయపార్టీలు, మత ఛాందసవాదులు గొతు చించుకోవడం అలవాటు చేసుకున్నారు. ప్రజలందరి రక్తం ఒక్కటే అంటున్న కమ్యూనిస్టులు సైతం ద్వంద్వ నీతిని అవలంబిస్తున్నారు. దురాచారాలను అణచివేసే క్రమంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్న భారత్‌లో ఉమ్మడి పౌరస్మృతి ఓ ఆవశ్యకతగా గుర్తించాలి. గతంలో ఎన్నో దురాచారాలను మనం రూపు మాపుకున్నాం. బాల్య వివాహాలను రద్దు చేశాం. సతీసహగమనాన్ని రద్దు చేశాం. అలాగే అనేక మార్పులకు ప్రపంచం లోనవు తున్న వేళ ప్రజలకు చట్టం అన్నది ఒకే రకంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే మతపరమైన అచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయడం. ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవన భృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా వేర్వేరుగా ఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగ భేదాల్లేకుండా భారత పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపజేయడమే యూనిఫాం సివిల్ కోడ్. ఈ డిమాండ్ దేశానికి స్వాతంత్యం÷-ర వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఇప్పటి వరకు దేశంలో ప్రజాచట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. అయితే ఉమ్మడి పౌరస్మృతిలో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దాంతో చాలా కాలంగా దేశంలో మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫామ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలయ్యింది. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చే దాకా దేశంలో లింగ సమానత్వం సాధ్యం కాదనే వాదనలున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి వల్ల దేశంలో సమానత్వం లభిస్తుంది. కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని చెబుతున్న వారంతా కేవలం ఓటు బ్యాంక్ రాజకీయ ప్రయోజనాలు ఆశించేవారుగానే చూడాలి. చట్టం విషయంలోనే మతాల ఆధారంగా ఉండరాదన్నది ఆకాంక్ష. అయితే భిన్న మతాలు, నమ్మకాలున్న భారత్ లాంటి పెద్ద దేశాల్లో ఉమ్మడి సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది ఎంతో కష్టమైన విషయం అన్న వాదన తెస్తున్నారు కొందరు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

# స్నేహమేరాజీవితం....

రమేష్, సురేష్ ఇద్దరూ బాల్యం నుండి మంచిమిత్రులు. రమేష్ తండ్రి మధ్యతరగతి రైతు. ఐదెకరాల వరిపండే భూమి ఉంది. ఇద్దరు కొడుకులు. చిన్నప్పటి నుండి తండ్రి నాగయ్య బాగా చదువుకోవలని తన పిల్లలకు చెపుతూ ఉండేవాడు.

'' మనకున్నదిఐదెకరాలపొలం. మనాలుసరిగ్గాదిక్కేమంటపండుతుంది.లేకపోతేమనందరికీకడుపుఎండుతుంది. కష్టపడి ఇష్టంగా చదవండి మంచి ఉద్యోగం దొరికితే హాయిగా బతకవచ్చు. నాకు మాదిరిగామట్టి పిసుక్కు బతికే బతుకు మీకు వద్దు. ఈ పోలం ఉంటుందో పోతుందో నాకూ తెలీదు.మీకూ తెలీదు. చదువే మీకు ఆధారం. నేను చెప్పవలసింది చెపుతున్నా. ఆ తరువాత మీఇష్టం.'' ఈ మాటలే వారానికొకసారైనా చెపుతుండేవాడు. రమేష్ కు తండ్రీ మాటలు బాగా ఎక్కాయి. నిరంతరం చదువు మీద శ్రద్ధ పెట్టేవాడు. ఐదవ తరగతి నుండీ పదవ తరగతి వరకే క్లాసులో రమేషే ఫస్టు వస్తుండేవాడు.

సూరేష్ తండ్రికి కిరాణా కొట్టుఉంది. ఆయనకు ఇద్దరు పిల్లలు. పెద్దది అమ్మాయి. పదవ తరగతితోచదువు మానిపించి, పదహారేళ్ళ వయసులో పెళ్ళి చేసి,అత్తారింటికి పంపేశాడు.

"మనకు వ్యాపారం ఉంది. నువ్వు పెద్ద చదువులు చదివి, దేశాన్నిఉద్ధరించే దేమీలేదు. మన ఊళ్ళోఉన్న బడిలోపదవ తరగతి వరకు చదువుకో. కాస్తాకూడికలు, తీసివేతలు, గుణకార, భాగహారాలు వస్తేచాలు. ఈ వ్యాపారం చూసుకోటానికి " అని పదేపదే చెపుతుండేవాడు. ఈ మాటలే చెపుతూ, రమేష్నుకూడా నిరుత్సహాపరచేవాడు.

" నీకేరా? మీనాన్న వ్యాపారం ఉంది. అది చేసుకొని హాయిగా బతికేస్తావ్. నా సంగతి అలా కాదు. ఉన్నది కొద్ది భూమి. ఒక ఏడు పండితే మరో ఏడు ఎండుతుంది. మీనాన్నదగ్గర అప్పు చేయాలి. నాకు చదువే ముఖ్యము. నేను బాగా చదువుకొని, డాక్టర్నుకావాలి. మన ఊళ్ళో ఆస్పటల్పెట్టి వైద్యం చేస్తాను. " అని అంటుండేవాడు. అలాగే శ్రద్ధగా చదువుతుండేవాడు.

రమేష్ కు పదవ తరగతిలో ఏ గ్రేడ్ వచ్చింది. సురేష్ గణితంలోఫెయిల్ అయ్యాడు . రమేష్ ఇంటర్లో చేరాడు. బైపీసీ గ్రూపు తీసుకొని, చదువు ప్రారంభించాడు. సురేష్ చదువు మానేసి కిరాణాషాపులోతండ్రికి సహాయంగా పనిచేస్తూ , వ్యాపార రహస్యాలు నేర్చుకుంటున్నాడు. ఇంటికి వచ్చినప్పుడు రమేష్ సురేష్ లు కాలుసు, కొని వారివారి అనుభవాలు పంచుకుంటూ ఉండేవారు. రమేష్కుఆశించినవిధంగామెడికల్సీటురాలేదు. డిగ్రీలోచేరిబయోటెక్నాలజీగ్రూప్తోచదువుకొసాగించాడు. సురేష్ , రమేష్ చదువుతున్నపట్టణంలో నే సూపర్మార్కెట్ ప్రారంభించాడు. రమేష్ ఖాళీగా ఉన్నప్పుడు సూపర్మార్కెట్‌లో కూర్చోని సురేష్ తో కాలక్షేపంచేస్తుండేవాడు.

మరో ఐదేళ్ళు గడిచిపోయాయి. రమేష్ ఎమ్మస్సీ పూర్తి చేశాడు. ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. రమేష్ తండ్రి నాగయ్య అకాల మరణంతో కుటుంబం కష్టాలపాలైంది. తండ్రి చేసిన అప్పుకింద రెండెకరాలు ఎగిరిపోయింది. తమ్ముడు నగేష్ ఆమూడెకరాలు వ్యవసాయం చేస్తూ, తల్లీ,తను బ్రతుకుతున్నారు. రమేష్ సూపర్ మార్కెట్లో పార్టు టైం పనిచేస్తూ , ఉద్యోగ వేటలోఉన్నాడు. అప్పుడప్పుడూతమ్ముడికికాస్తాసహాయపడుతూఉన్నాడు. సురేష్ వ్యాపారం మూడుపూవులు ఆరుకాయలుగా సాగుతుంది.

ఒకరోజు సురేష్, రమేషును పిలిసి, '' అరేయ్ నేను, ..సారీ..మనము ఒక జూనియర్కాలేజీ పెడదాము. పెట్టుబడి నేను పెడతా. నువ్వు ప్రిన్సిపాల్. ఆర్థికం నాది. విద్య నీది. ఏమంటావ్ ?" అని అడిగాడు.

" ఆలోచన బాగానే ఉంది. కానీ.... ఖర్చు.. " అని అటుండగానే, " చెప్పానుగా. అర్థికంనాది. పర్మిషన్స్, స్టాఫ్, అడ్మిషన్స్నువ్వు చూసుకో. యాడ్స్కుకూడా ఖర్చు పెడదాము. ఓకేనా ? "

మిత్రుడి మాట కాదన లేకపోయాడు. ఆ విధంగా వాళ్ళ ఊళ్ళోనే 'కాకతీయజూనియర్కాలేజి ' పేరుతోకాలేజీప్రారంభించారు. సురేష్ వెనుక ముందు ఆలోచించకుండా బయట అప్పులు తెచ్చి,మంచి భవనం కట్టించాడు. చక్కటి అనుభవం కలిగిన అధ్యాపకుల్నినియమించారు.

రమేష్ ప్రిన్సిపాల్ బాధ్యతలు చేపట్టి,చక్కటి,క్రమశిక్షణతో,విద్యార్థులకు,క్లాసులు,నిర్వహించారు. తత్ఫలితంగా, మొదడి బ్యాచ్ వంద శాతం విజయం సాధించిందివాళ్ళబొమ్మలుపెట్టుకొనిచాలాఅడిషన్స్పాంధించారు. అనతి కాలంలోనే కాకతీయజూనియర్కాలేజి రాష్ట్రంలోమంచి గుర్తింపు పొందింది. రమేష్ ఇక

ఉద్యోగ అన్వేషణాలు మానేసి, నిరంతరం కొత్తతరాన్నితయారుచేసే పనిలోమునిగిపోయాడు. గిరుక్కున వది వసంతాలు గడిచిపోయాయి.

ఇక్కడే మరో ట్విష్టు జరిగింది.

సురేష్, రమేష్ తో ఏమాత్రం సంప్రదించకుండా కార్పోరేట్వాళ్ళకు వందకోట్లకు కాలేజి అమ్మేశాడు. ఓ పాతికలక్షలు రమేష్కుఇచ్చి, " నీకు ఇష్టమైతే వాళ్ళ దగ్గర పని చేయమన్నాడు. ఇది రమేష్కు నచ్చలేదు. తను బయటకు వెళ్ళి,తన సొంత కాలేజి అద్దె భవనాలలోప్రారంభించాడు. కార్పోరెట్వాళ్ళుఊరుకుంటారా !

ఈ గొడవులలోరమేష్ తీరికలేకుండా తన చుట్టూ ఏం జరుగుతుందో పట్టించుకోలేదు. సురేష్ వంద కోట్లు హారతి కర్పూరంలా కరిగిపోయాయి. ఏం చేయాలో తోచలేదు. రమేష్కుఈ విషయం తెలియగానే మిత్రుడ్నిఆదుకోవాలని అనుకున్నాడు. ఎలా ? తన దగ్గర డబ్బులేదు. మళ్ళీ చిన్నకిరాణా కొట్టుపెట్టుకోటానికి ' పూలుఅమ్మినచోట కట్టెలు అమ్మాలా?' అనుకున్నారు. కుటుంబం గడవటం కూడా కష్టమైపోయింది. రమేష్ తన పీజీ సర్టిఫికేట్, కాలేజి పరపతి తాకట్టు పెట్టి, బస్సులు రెండు కొని, కాలేజీ విద్యార్థుల కొరకు వాటిని మేనేజ్చేయమని పని అప్పగించాడు. ఆపదలో ఆదుకున్న వాడే నిజమైన మిత్రుడు కదా ! ఇప్పుడు ఇద్దరూ కలిసి కాలేజీని మరింత అభివృద్ధిపథంలోకి తీసుకువెళ్ళారు. ఇరువురి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉన్నాయి.

మండవసుబ్బారావు - ,9493335150

# తెలుగు భాషా పట్ల ఆవులకు ప్రత్యేక అభిమానం

## జూలై 27... ఆవుల సాంబశివరావు వర్ధంతి

జస్టిస్ ఆవుల సాంబశివరావు (మార్చి 16, 1917...జూలై 27, 2003) జడ్జిగా, వైస్ ఛాన్సలర్ గా, లోకాయుక్తగా సుపరిచితులు. న్యాయవాది గానే కాక, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, రాష్ట్ర మొట్ట మొదటి లోకాయుక్తగా, హేతువాదిగా, ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా పేరెన్నిక గన్నారు. గాంధేయుడుగా ఆరంభమైన ఆవుల సాంబశివరావు, క్రమేణా ఎం.ఎన్. రాయ్ ప్రభావితుడై అఖిలభారత మానవ వాద సంఘాధ్యక్షుడుగా, భారత హేతువాద సంఘ కార్యదర్శిగా, ఇండియన్ రేషనలిస్ట్ పత్రిక సంపాదకుడుగా పని చేశారు. సాంబశివరావు 1917లో మార్చి 16వ తేదీన గుంటూరు జిల్లా మూల్పూరులో ఆవుల బావమ్మ, ఆదియ్య దంపతులకు జన్మించారు. సాంబశివరావు తొలి నాళ్లలో, సమాజంలో బానిసత్వం, విశ్వాసాలు ఇవన్నీ రూపుమాసి పోవాలంటే కమ్యూనిస్టు భావజాలమే పేదరికం, వెనకబాటుతనం, అంధ శరణ్యం అని భావించినా, ఎం.ఎన్. రాయ్ స్ఫూర్తితో నవ్య మానవవాదాన్ని అవలంబించారు. మానవ సమాజంలో మానవత్వాన్ని వెలిగిస్తే చీకట్లు తొలగిపోతాయని భావించారు. బుద్ధుడి విశ్వప్రేమ, త్రిపురనేని - జులై 27, 2003) రామస్వామి చౌదరి సంస్కరణ, హేతువాద భావాలు ఆయన ఆలోచనలకు పునాదులు వేశాయి. అరవయ్యేళ్లకు పైగా ఏ పదవిలో ఉన్నా, ఏచోట ప్రసంగించినా, మానవత్వాన్ని శాస్త్రంతో మిళతం చేసి పని చేశారు. పాలేర్లతో పాటు తననీ కూర్చోబెట్టి అన్నం పెట్టిన తల్లి మంచి మానవతావాది అన్నారు. గుంటూరు, మద్రాసు, కలకత్తాలో విద్య నభ్యసించారు మరియు మద్రాసు యూనివర్సిటీ నుండి ఆర్ట్స్ అండ్ లా గ్రాడ్యుయేట్ చేశారు. 7 ఏప్రిల్ 1941న మద్రాసు హైకోర్టులో న్యాయ వాదిగా నమోదు చేసుకుని, ఆ కోర్టులో అలాగే గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మరియు

21 ఏప్రిల్ 1967 వరకు హైదరాబాద్ లో ప్రాక్టీస్ చేశారు. 14 జూలై 1966న 2వ ప్రభుత్వ ప్లీడర్ గా నియమితు లయ్యారు. 22 ఏప్రిల్ 1967న ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తిగా నియమితుల య్యారు. ఆయను 25 జనవరి 1975 నుండి జనవరి 10, 1976 వరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. మద్రాసు, గుంటూరు, హైదరాబాద్ లో హైకోర్టు న్యాయవాదిగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా, జడ్జిగా పనిచేసిన ఆవుల... హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా స్వయంగా క్రమశిక్షణ పాటించి, జడ్జీలచే పాటింపజేశారు. తెలుగు దేశం అధినేత ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రి అయ్యాక తెలుగు భాషా సాహిత్యాలు, కళలు, చారిత్రక వికాసానికి ప్రత్యేకంగా ఒక విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలా తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు వెనుక ఆయన కృషి ఉందని చెప్పక తప్పదు. తెలుగు విద్యార్థి పత్రికలో రెండు దశాబ్దాలకు పైగా శీర్షికను కొనసాగించారు. త్రిపురనేని రామస్వామి... పునరుజ్జీవపథం - 1997, యుగపురుషుడు కందుకూరి వీరేశలింగం, నవభావన అనే రచనలు చేశారు. సాంబశివరావు అవసరమైతే తప్ప ఇంగ్లీషు మాట్లాడేవారు కాదు. లోకాయుక్తగా ఆయన తెలుగులో అందుకొన్న ఫిర్యాదులకు తెలుగులోనే తీర్పులు చెప్పే విధానం ప్రవేశ పెట్టారు. తెలుగు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆవుల మంజులత ఆయన కుమార్తె. సాంబశివరావు 88 యేళ్ల వయసులో 2003 జూలై 27న హైదరాబాదులో కన్నుమూశారు.

# భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అబ్దుల్ కలామ్

## జూలై 27... మిస్సైల్ మ్యాన్ వర్ధంతి - ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

అబ్దుల్ కలామ్.. ఈ పేరు తెలియని భారతీయుడు ఉండడంటే ఆశ్చర్యం లేదు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఆయన. ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి.. నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం నిజంగా అద్భుతం. దేశం కోసం పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండిపోయిన ఆయన జీవితం ఆదర్శం. అనితర సాధ్యమైన విజయాలను తన ఖాతాలో వేసుకోవడం గొప్పతనం. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి

సేవలందించిన కలాం. హార్డ్ స్టంట్ రూపొందించడం లోనూ పాత్ర పోషించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఆయన జయంతి ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారు. అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం లో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న జన్మించాడు. తండ్రి పేరు జైనలబుద్దిన్ మరాకాయర్, తల్లి పేరు అషియమ్మా జైనబుల్బుద్దిన్. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబానికి సహాయం చేయడానికి చిన్న వయసు లోనే న్యూస్ పేపర్లు వేసేవాడు. రామేశ్వరానికి కొద్ది దూరంలో ఉన్న రామనాథపురంలో స్కెచ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువు కున్నాడు. చదువు అంత అంత మాత్రమే అయినప్పటికీ నేర్చుకోవాలనే తపన ఎక్కువగా ఉండేది. స్కూల్లోనే ఉపాధ్యాయుడు ఒకసారి సముద్రపు ఒడ్డుకు తీసుకువెళ్లి పక్షి ఎలా ఎగురుతుందో చూపించాడు. అప్పటి నుండి కలాం కూడా పక్షిలా ఎగరాలను కున్నాడట. ఎలాగైనా పైలెట్ కావాలని అనుకున్నాడు. తరువాత తిరుచ్చిలో సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందాడు. కలాం తన చిన్ననాటి కోరిక నిజం చేసు కోవడానికి మద్రాసులోని ఎన్ఐటీల్లో చేరాడు. ఐతే ఇన్స్టిట్యూట్ లో చేరాలంటే వెయ్యి రూపాయలు ఫీజు కట్టాల్సి వచ్చింది. కానీ ఆయన తండ్రి దగ్గర లేనపుడు కలాం అక్క తన రెండు గాజులు అమ్మి ఫీజ్ కట్టింది. ఎలాగైనా బాగా చదివించాలని ఉన్నతమైన స్థానంలో చూడాలని తన కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాన్ని తన మీద వాళ్లకు నమ్మకాన్ని చూసి చలించి పోయాడు. చివరకు స్కాలర్షిప్ సహాయంతో ఎం ఐ టి లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేయగా, అందులో నాటికల్ ప్రవేశ పరీక్షల్లో 8 ఉద్యోగాలు ఉంటే తనకు 9వ స్థానం రావడంతో తృటిలో పైలెట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. కలాం తన చిన్ననాటి కల చేజారి పోయింది. 1960 కలాం డీఆర్డీఓ (%ణ=ణూ%)లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరారు. అక్కడ భారత సైన్యం కోసం ఒక ఓవర్ క్రాఫ్ట్ డెవలప్ చేయడం ఆయన పని. కొన్ని రోజులకి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ నుండి కలాం కి ఇంటర్వ్యూకు రమ్మని పిలుపు వచ్చింది. ఇప్పుడు దీనినే ఇస్రోగా (%×ూ=ూ%) పిలుస్తున్నారు. ప్రొఫెసర్ విక్రం సారాభాయ్ ఇంటర్వ్యూ చేశారు. అలా కలాం రాకెట్ ఇంజినీరుగా సెలక్ట్ అయ్యారు. విక్రం సారాభాయ్, కలాం కలిసి ఇస్రో ను ఎంతగానో అభివృద్ధి చేశారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరి, ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారత దేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (%ూాఎ-×××%)ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. క్రమంలో ఆరు నెలలపాటు రాకెట్ లాంచింగ్ టెక్నిక్ మీద ట్రైనింగ్ కోసం అమెరికాలోని "నాసా" వెళ్లే అవకాశం దక్కింది. భారత్ నుండి అంతరిక్షంలోకి శాటిలైట్ పంపాలనేది ప్రొఫెసర్ సారాభాయ్ కోరిక. శిక్షణ పూర్తి అయిన తర్వాత కలాం... సారాభాయ్ మరియు సతీష్ సహకారంతో "రోహిణి" అనే శాటిలైట్ ని అంతరిక్షంలోకి పంపడానికి ఎస్ఎల్వి-3 అనే రాకెట్ ని అభివృద్ధి చేశారు. దేశంలోని ప్రజలందరికీ ఎస్ఎల్వి-3 మీదే కళ్ళు ఉన్నాయి. కలాంతో పాటుగా అక్కడ ఉన్న ఎంతోమంది కష్టపడి నిర్మించిన 22 మీటర్ల పొడవైన ఎస్ఎల్వి-3 లాంచ్ అయింది. 315 సెకండ్ తర్వాత సెకండ్ స్టేజ్ పేలిపోయి సముద్రంలో కుప్పకూలి పోయింది. కలాంకు ఏదో తెలియని ఆవేదన. దేశ ప్రజల అందరి కళ్లు ఆవిరై పోయాయి. మళ్ళీ తిరిగి 1980 2 వ ఎస్ఎల్వి-3 రెడీ చేశారు. మొదటి దాని లాగానే ఇది కూడా ఫెయిల్ అవుతుందని వ్యాఖ్యానించారు. 18 జూలై 1980 లో ఎస్ఎల్వి-3 రోహిణి విజయ వంతంగా ప్రవేశ పెట్టింది..అంతరిక్షం లోకి శాటిలైట్ ని పంపగలిగే కెపాసిటీ ఉన్న దేశాల లిస్టులో భారతదేశం కూడా చేరింది. భారత అంతరిక్ష ప్రయోగాలు పునాదులు పడ్డాయి. ఆ నాటి ప్రధానమంత్రి గాంధీ ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు.

ఆ తర్వాతి సంవత్సరం 1981లో కలాంకు పద్మభూషణ్ అవార్డు దక్కింది. ఆ తరవాత మన ఆర్మీ కోసం అగ్ని, పృధ్వి, నాగ్, ఆకాశ్ త్రిశూల్ వంటి శక్తివంతమైన మిస్సైల్ లు తయారు చేసి మన దేశాన్ని ఎవరి మీద ఆధారపడని ఒక శక్తివంతమైన దేశంగా మార్చారు. అందుకే కలాంను మిసైల్ మాన్ అంటారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ఎంతో అభివృద్ధి చెందింది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి, క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు.

అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-II అణుపరీక్షలు విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగ స్వామిగా ఆయన్ను "మిస్సైల్ మాన్" అని పిలుస్తారు. 1898లో వాజ్ పేయి ప్రధానమంత్రి సమయంలో అమెరికన్ శాటిలైట్స్ కి దొరకకుండా "పోక్రాన్" అనే ప్రదేశంలో "ఆపరేషన్ శక్తి" అనే పేరుతో విజయవంతంగా న్యూక్లియర్ టెస్ట్ చేయడంలో కలాం పాత్ర ఎంతగానో వుంది.

గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగు పెట్టారు. ఆయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాం మన దేశానికి ఏ రాజకీయ అనుభవం లేకుండా పదకొండవ రాష్ట్రపతిగా ఎన్నికైన జ్ఞాని. కలాం సమయంలో ఎక్కవ మందిని కలుసుకున్న రాష్ట్రపతిగా, పీపుల్స్ ప్రెసిడెంట్ అని అంటారు. అబ్దుల్ కలాం గారు పెళ్లి చేసుకోలేదు. అంతేకాదు, వైద్య రంగంలో పోలియో బాధితుల కోసం, తేలికపాటి పరికరాల రూపకల్పన చేయడానికి ఎంతో కృషి చేశారు. భారత ప్రభుత్వం "భారతరత్న"' "పద్మవిభూషణ్", "పద్మభూషణ్" పురస్కారాలతో గౌరవించింది. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మధ్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. మత ఘర్షణలను నిరసించే శాంతి కాముకుడిగా పేరు గడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు.

84 సంవత్సరాల వయసులో జూలై 27, 2015 సోమవారం సాయంత్రం షిల్లాంగ్‌లోని ఏఐఎంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం మధ్యలో కుప్పకూలి పోయి, స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించబడి, 45 నిమిషాల వ్యవధిలోనే కన్నుమూశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## మీకు తోడుగా, మీలో ఒకడిగాగడప గడపకు సంజయ్

**కోరుట్ల టౌన్ జులై 26 (ప్రజామంటలు)**

మీకు తోడుగా, మీలో ఒకడిగా ఉంటానని గడప, గడపకు సంజయ్ అన్న కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 28వ వార్డులో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా డా. కల్వకుంట్ల సంజయ్ పాదయాత్ర చేస్తూ వార్డ్ ప్రజలను, కూరగాయల వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను ఓపికగా విని వాటిని పరిష్కరిస్తామని మీకు ఎలాంటి సమస్యలు ఉన్న మీలో ఒకడిగా వాటిని తీర్చే ప్రయత్నం చేస్తానని చెప్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్, నాయకులు పాల్గొన్నారు.

## జనగామలో హరేకృష్ణ ప్రచార సేవా కమిటీ

**జనగామ జూలై 26 (ప్రజామంటలు):**

జనగామలో హరేకృష్ణ భక్త బృందం ఆధ్వర్యంలో బుధవారం హరేకృష్ణ ప్రచార సేవా కమిటీ గీతాశ్రమం కృష్ణ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షురాలు స్వర్గం కళావతి మాతాజీ, గౌరవ సలహాదారు బచ్చు బాలనారాయణ ప్రభూజీ, అధ్యక్షులు ధనుంజయ పండిత్ దాస్ ప్రభు, ఉపాధ్యక్షులు సనాతన దాస్ ప్రభు, ప్రధాన కార్యదర్శి గిరగాని రమేష్ ప్రభు, కార్యదర్శి హరికృష్ణ ప్రభు, కోశాధికారి గిరగాని రమేష్ ప్రభు, కార్యవర్గ సభ్యులుగా అరుణ్ గోపాల్ ప్రభు, ప్రభావతి మాతాజీలను ఎన్నుకున్నారు.

## డివైఎస్ఓ (ఎఫ్ఏసి) గా ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్

**జగిత్యాల జూలై 26 (ప్రజామంటలు)**

జిల్లా యువజన మరియు క్రీడల అభివృద్ధి అధికారి ఎఫ్ఏసి గా జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్. రవికుమార్ ని జిల్లా కలెక్టర్ బుధవారం నియమించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ గా నియమించినందుకు కలెక్టర్ ని కలిసి పూల బుక్కెను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ క్రీడ సంఘాల బాధ్యులను, క్రీడాకారులు అందరి సహాయ సహకారాలు తీసుకొని జిల్లా క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

## గ్రామపంచాయతి సిబ్బంది సమ్మె, సమస్యలు పరిష్కరించాలి

**వేలేరు జూలై 26 (ప్రజామంటలు):**

మండలకేంద్రం వేలేరులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మండలంలోని వివిధ గ్రామాల గ్రామ పంచాయతీల సిబ్బంది బుధవారం సమ్మె చేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 రోజులుగా తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం సరికాదన్నారు. ప్రబుత్వం తక్షణమే జిపికార్మికులను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. విధినిర్వాహణలో మరణించిన కుటుంబాలకు పదిలక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల రమేశ్, ఉపాధ్యక్షులు మ్యాక వెంకటేశ్ , గౌరవ అధ్యక్షులు చింతల సాంబయ్య, కార్యదర్శి ఏనుట్ల వీరన్న, కారోబార్లు, జగన్, వివిధ గ్రామాల పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు.

## "చేయని పనులకు బిల్లులు" విచారణ చేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన35వ వార్డ్ కౌన్సిలర్ హన్మండ్ల జయశ్రీ

**జగిత్యాల జూలై 26 (ప్రజామంటలు)**

గతంలో లెక్కలు లేవని, రికార్డులు లేవని ఆపివేదిన బిల్లులను ఈనాటి సమావేశంలో ఆమోదానికి పెట్టడం అధికారుల, నాయకుల అవినీతికి నిదర్శనమని, వీటిపై పూర్తి విచారణ చేయాలనీ 35వ వార్డ్ కౌన్సిలర్ హన్మండ్ల జయశ్రీ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అందుకు పలు అంశాలను ప్రస్తావిస్తూ, పూర్తిస్థాయి అధికారులు లేకపోవడం వల్లనే జగిత్యాల మున్సిపాల్టీలో నిధుల దుర్వినియోగం జరుగుతుందని, జగిత్యాల పట్టణంలో హరితహారంలో బాగంగా చెట్లు నాటుటకు మరియు వెదురు బొంగుల కోనుగోలు మూడు విడతలుగా చేసినట్లు చూపారు. ఇక్కడ కూడ కౌన్సిల్ ఆమోదం లేదు. కేవలం చైర్మన్, కమిషనర్ ఆదేశాలుగా చూపారనీ తెలిపారు. ఒక్కొక్క విడత రూ. 93,750 చొప్పున రూ. 2,81,250 హరిని ఎంటర్ ప్రైజెస్ వారికి చెల్లించాలని, ఎటువంటి రికార్డులు లేవని చెప్పిన అధికారులు ఈ రికార్డు ఏరకంగా నమోదు చేసారో తెలియటం లేదు. జగిత్యాల మున్సిపాలిటిలో 2020- 2021 2021-22 కు సంబందించి హరిత హారం లెక్కలే అందుబాటులో లేవు. ఎన్ని సార్లు అడిగిన ఇప్పటి వరకు ఇవ్వలేదు. కాని అప్పుడు ఎప్పుడో 2020 చేసిన పనికి బిల్లుకు మాత్రమే ఎజెండా లో పొందు పర్చిన ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకుని దీన్ని రద్దు చేయాలనీ 35వ వార్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ డిమాండ్ చేశారు. ట్రాక్టర్ ల రిజిస్ట్రేషన్ కు సంబంధించి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ను ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్వయంగా డిపార్టుమెంట్ ద్వారా చేయకుండా కొటేషన్లు పిలిచి రూ. 93,000 క్యాదాసు నాగయ్య కు చెల్లించాలని పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేయడం జరిగిందనీ ఆరోపించారు. క్రొత్త కౌన్సిల్ వచ్చిన తర్వాత చైర్మన్, వైస్ చైర్మెన్ చాంబర్ల రెనోవేషన్ చేసినట్లు ఏజన్సీకి ఇచ్చినట్లు చూపారు. కానీ అప్పుడు ఎవరు ఎటువంటి పనిచేయలేదు, కావున ఈ పనిని రద్దు చేయవల్సిందిగా మనవి. ఇక్కడ దాదాపు 2,00 లక్షల ప్రజాధనం దుర్వినియోగం అవు తుంది. కావున వెనువెంటనే వీటన్నిటిపై పూర్తి స్థాయి విచారణ జరిపి రద్దు చేయాలని జయశ్రీ కోరారు.

## మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హరితహారం

**హుజురాబాద్ జూలై 26 (ప్రజామంటలు)**

హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1986 - 88 బ్యాచ్ ఎంపీసీ, బైపీసి పూర్వ విద్యార్థినీ విద్యార్థులు జూనియర్ కళాశాల మైదానం లో బుధవారం రోజున మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు .దీనికి ముఖ్యఅతిథిలుగా హుజురాబాద్ తహశీ ల్దార్ శ్రీ చింతల కోమల్ రెడ్డి , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర, లెక్చరర్ పరమేశ్వర్ అతిదులుగా వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్ విచ్చేసి మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో గత 36 సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు కలిసి ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని తాము చదువుకున్న కళాశాలలో మొక్కలు నాటడం అనేది చాలా గర్వకారణమని అభినందించారు. భవిష్యత్ లో ఎన్నో సేవా కార్యక్రమాలను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డం ధర్మా రెడ్డి, కేసరి మధుకర్, గొస్కుల శ్రీనివాస్, బండ శ్రీనివాస్, గుంటి రవీందర్,సమ్మిరెడ్డి, గూడూరి జయపాల్ రెడ్డి, రమా దేవి,విజయ నిర్మల, పర్కాల జయశ్రీ, క్యాస శోభ, వింజమూరి సీత, గుజ్జుల సురేందర్ రెడ్డి, భూపతి సంపత్ కుమార్, మిల్కూరి రామచంద్రం, చోల్లేటి గంగాధర్, అంగీరస సంపత్ రావు, పుల్లూరి లక్ష్మీనారాయణ, డాక్టర్ తిరుపతయ్య, అయిత హరీష్, అరిగెల సమ్మయ్య, సుంకరి కుమార స్వామి, క్యాస అశోక్, మంచి కట్ల భాస్కర్, ఇమ్మడి బాబు, నందు పటేల్, జాకీర్ హుస్సేన్, యం.డి. లాల్ మహ్మద్, దేవరకొండ ఉమేష్, మోరే అంజయ్య, యం డి ఫ్రక్రు దీన్, పంజాల తిరుపతి, యం. రమేష్ బాబు, ఏవి రామన్, గుర్రం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్దేశానికి జవాన్లు వెన్నెముక

**కోరుట్ల జూలై 26 (ప్రజామంటలు)**

కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. జరుపుకోవడం జరిగింది. కార్గిల్ యుద్ధానికి నేటికీ 20 సంవత్సరాలు అక్రమంగా భారత్ భూభాగంలోకి చొచ్చుకొచ్చిన దళాలను మట్టి కురిపించి మన దేశ సత్తా ఏంటో నిరూపించారు.మన సైనికులు 26 జూలై 1999 నాటికి పాకిస్తాన్ సైన్యాన్ని మట్టి కురిపించి భారత్ భూభాగాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకుంది. దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న విజయ్ దివాసుగా జరుపుకుంటున్నాము. ఈ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లకు గుర్తుగా కార్గిల్ యుద్ధం స్మారకాన్ని నిర్మించారు అని కొనియాడారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ రావు మాట్లాడుతూ... దేశానికి జవాన్లు వెన్నెముక అని దేశాన్ని కబళించడానికి వచ్చిన శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా విరోచితంగా పోరాడి వీరమరణం పొందిన 527 మంది జవాన్లను స్మరించుకుంటూ వాళ్లు నివాళులు అర్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు టీవీ శేఖర్, వార్డు కౌన్సిలర్ పెండం గణేష్, జిల్లా అధికార ప్రతినిధి తిరుమల వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, గిన్నెల విద్యాసాగర్, సుధా వేణి మహేష్ సోరుపాక రమేష్, బండారి వెంకటి, విజయ్, మరియు బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు పూర్తి రీయంబర్స్ మెంట్ హర్షణీయం

**- హరి ఆశోక్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు, టీ బీసీ జేఏసీ**

**జగిత్యాల జూలై 26 (ప్రజామంటలు)**

దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐటీ,ఐఐఎం,సెంట్రల్ యూనివర్సిటీలు సహా 200కు పైగా విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన బీసీ విద్యార్థులకు మొత్తము ఫీజు చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్రహ్మణవాడలో బీసీ జెఎసి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

ధీంతో రాష్ట్ర,జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమన్నారు. ఇదివరకే విదేశాల్లో విద్యాభ్యాసం కోసం వెళ్లిన బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున ఓవర్సీస్ స్కాలర్షిప్పు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణనే. ఇలాంటి సాయం దేశంలో గతంలో, ప్రస్తుతం ఏ ముఖ్యమంత్రి చేయడం లేదన్నారు..ఈ విద్యాసంవత్సరం నుంచే ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.150 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడానికి పూనుకోవడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు మా టీ బీసీ జేఏసీ తరపున హరి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీ మంజరి, యువజన అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్స్ ఫోరమ్ అధ్యక్షుడు పంబాల రామ్ కుమార్, ఉద్యోగుల జిల్లా సంఘం అధ్యక్షుడు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో బీజేపీ సమావేశం

**ధర్మపురి జూలై 26 (ప్రజామంటలు)**

ప్రధాన మంత్రి మోడీ 14వ విడత కిసాన్ సామాన్ నిధిని 8 కోట్ల మంది రైతుల ఖాతాల్లో జమ చేయనున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సల్ఫర్ పూతతో కూడిన యూరియాను ప్రవేశపెడుతున్నారని దేశంలోని ఒక కోటి 25 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేసి రైతులతో వర్చువల్ గా సంభాషిస్తారని తెలియచేస్తున్నామ్. అయితే కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా కార్యక్రమాన్న కార్యకర్తలు విజయవంతం చెయ్యాలని అన్నారు. రైతుబంధు విషయంలో ముఖ్యమంత్రి కపటనాటకాలు ఆడుతున్నాడు. రైతులను మోసగించే ప్రయత్నాలు మానుకోకుంటే రైతుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ నరేష్, సీనియర్ నాయకులు నలుమాసు వైకుంఠం, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరేడ్ల శంకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, ప్రధాన కార్యదర్శి మండలోజు సూరజ్, ఉపాధ్యక్షులు సంఘీ మాధవ్, కార్యదర్శి అస%శీ% సురేష్, సోమిశెట్టి శివ సాయి, కోశాధికారి అనంత నవీన్, పానుగంటి రవి, ప్రణీత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ. ని కలిసిన పిఆర్టీయూ టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండ కోమల్ రెడ్డి

**వేలేరు జూలై 26 (ప్రజామంటలు):**

వేలేరు ఎస్.ఐ. గా ఇటీవల బాధ్యతలు చెపట్టిన హరితను వేలేరు గ్రామానికి చెందిన పిఆర్టీయూ టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండ కోమల్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై ని కలిసిన వారిలో కోమల్ రెడ్డితో పాటు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వేలేరు సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి ఉన్నారు.

## మల్యాల మండలం రామన్నపేటలో చోరీ

**మల్యాల జూలై 26 (ప్రజామంటలు)**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేటలో రామన్నపేటలో తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ జరిగింది. మూడున్నర తులాల బంగారం, 12 తులాల వెండి, 4 వేల నగదు ఎత్తుకెళ్ళిన దొంగలు. వేలిముద్రలు సేకరించి, డాగ్స్ స్కాడ్ తో పరిశీలించి కేసు నమోదు చేసుకున్న మల్యాల పోలీసులు.

హైదరాబాద్ డా. బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధవారం సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయానికి చెట్ల రమణయ్య చంద్రకళ దంపతుల విరాళం రూ. 51,116

**సారంగాపూర్ జూలై 26 (ప్రజామంటలు)**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం, పెంబట్లలో శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రము సమీపంలో, తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద దేవాలయముగా 102 ఆర్యవైశ్య గోత్ర స్తంభాల చే నిర్మించబడుతున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయానికి చెట్ల రమణయ్య చంద్రకళ, గంజ్ రోడ్, జగిత్యాలవారు ఈ ఆలయ నిర్మాణానికి, రూ. 51,116 విరాళం ప్రకటించినారు. ఇందుకు 23-7-2023న రూ. 2,116 నగదు ఈ కమిటీకి అందజేసినారు. ఈ నిర్మించబోయే ఆలయంలో వీరి పేరున ఒక్క పిల్లర్ పై (చెట్ల రమణయ్య చంద్రకళ) పేరు దాత గా లిఖించబడునని, వాసవి మాత అమ్మవారి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నామని ఆలయ నిర్మాణ కమీటీ సభ్యులు తెలిపారు.

హైదరాబాద్ లోని తెలంగాణ సెక్రటేరియట్ లో సీఎం కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వోరుగంటి రమణారావు

## ఎంపీటీసీ భర్త మృతి...

### - పరామర్శించిన సర్పంచ్, ఉప సర్పంచ్

**వేలేరు జూలై 26 (ప్రజామంటలు)**

మండల కేంద్రంలోని 10వ వార్డుకు చెందిన వేలేరు ఎంపీటీసీ బత్తుల జ్యోతి భర్త బత్తుల నిరంజన్ మరణించగా విషయం తెలుసుకున్న వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్,కోమల్ రెడ్డి వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ పరామర్శలో వార్డు మెంబెర్ బైరి అనిల్, అత్తెన రాజేందర్, వేలేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రు సంపత్, జిల్లా కార్యదర్శి పిన్నింటి తిరుపతి రెడ్డి,కారం శ్రీనివాస్ రెడ్డి, దండ బుచ్చిరెడ్డి, సుదర్శన్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు జోడుముంతల సంపత్, వనం సాంబయ్య, మోతె కనుకయ్య, కనుపర్తి సంపత్, దండ సంపత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు అక్కల ప్రశాంత్, మైనార్టీ అధ్యక్షులు సలీమ్ మాలిక్, కూరపాటి శ్రీకాంత్, భరత్, అసిఫ్, ప్రశాంత్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ. జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**మహాదేవపూర్ జూలై 26 (ప్రజామంటలు)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామంలోని సుంకరి నాగరాజు (24) ఈ మధ్యకాలంలో లివర్ ఫెయిల్యూర్ అవ్వడంతో పరిస్థితి విషమించి చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. వీరితోపాటు ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరాతి పోషన్న, గడ్డం స్వామి, రేగుల భాస్కర్, బల్ల సంపత్, చింతకింది రాజు తదితరులు ఉన్నారు.

## నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గా గడ్డం వీరేందర్ నాయి

**చిగురుమామిడి జూలై 26 (ప్రజామంటలు)**

తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గా కరీంనగర్ కిషన్ నగర్ కు చెందిన గడ్డం విరేందర్ ని నియమించడం జరిగిందని కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి లు తేలినారు. ఈ సందర్భంగా పాల్గొన్న తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.... గడ్డం వీరేందర్ గత కొన్ని రోజులగా సంఘానికి సేవలు చేస్తూ నాయీబ్రాహ్మణులకు ఎక్కడ అవసరం ఉన్న అక్కడ నాయకులందరిని కలుపుకొని కులం సంఘియులకు సమాజిక సేవా చేస్తూ చురుకుగా పని చేస్తున్నారని వారు అన్నారు. ఇప్పుడు కూడ సోషల్ మీడియా ద్వారా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా సంఘియులకు తేలియజేసే బాధ్యతను విజయవంతంగా చెయ్యాలని ప్రతి కుల సంఘం కూడ సోషల్ మీడియా విభాగం ఏర్పాటు చేసుకుని ముందుకు పోతున్నాయని వారు అన్నారు. సందర్భంగా గడ్డం విరేందర్ ను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి శ్రీరాముల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాముల బాల సురేందర్, నగర ప్రధాన కార్యదర్శి నడిగొట్టు కుమార్, జిల్లా కార్యదర్శి సమ్మెట లక్ష్మణ్ తదితరులు గడ్డం విరేందర్ కు అందరూ కలిసి అభినందనలు తెలిపారు.

## కార్గిల్ దివస్

**కోరుట్ల జూలై 26 (ప్రజామంటలు)**

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల మరియు కోటి నవ దుర్గ ఆధ్వర్యంలో కార్గిల్ దివస్ కార్యక్రమం. ఈ రోజు కార్గిల్ విజయ్ దీవస్ దినోత్సవం సందర్భంగా కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్వర్యంలో స్థానిక కార్గిల్ చౌక్ లో ఘనంగా నివాళులు అర్పించారు. మన సైనికుల గురించి వారి త్యాగాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల మరియు మహిళా క్లబ్ కోటి నవ దుర్గ తరపున మాజీ సైనికుడు గుజ్జేటి శ్రీకాంత్ గారిని ఘనంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వనపర్తి చంద్ర మోహన్, కార్యదర్శి కుందారపు మహేందర్, కోశాధికారి కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్, మహిళా క్లబ్ అధ్యక్షులు వనపర్తి రమ్య, సెక్రెటరీ కుందారపు ప్రేమలత,కోశాధికారి కొండబత్తిని రాధిక గారు వారు చేస్తున్న సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ నాయకులు అడేపు మదు, గుంటుక సురేష్, ఎలిమిల్ల ఉషా కిరణ్,పోతని ప్రవీణ్ కుమార్, పడాల నారాయణ గౌడ్, పోల రఘునందన్, చౌకి రమేష్, గుంటుక మహేష్, కొమ్ముల జీవన్ రెడ్డి, మండలోజు రవీందర్ మరియు మహిళా క్లబ్ నాయకులు గుంటుక కవిత, అడేపు కమల, చాప వందన, కనపర్తి రమ, పోతని శ్రీలత, గాజెంగి భారతి, పోల హిమబిందు గుంటుక వందన, తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన బీజేపీ నేతలు

**సికింద్రాబాద్ జూలై 26 (ప్రజామంటలు):**

సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధ నగర్ డివిజన్ లోని ఎల్ నారాయణ నగర్, వారాసిగూడ ప్రాంతంలో డివిజన్ అధ్యక్షులు హనుమంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల సారంగ పాణి ఇటీవల కురిసిన వర్షం నీటితో మునిగిన ప్రాంతాలను ఇండ్లను పరిశీలించారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామినిచ్చారు. స్థానిక వాన నీటి ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. భారీ వర్షాలు కురిసిన నేపద్యంలో స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు గాని పర్యటించకపోవడం దారుణమన్నారు. మంచినీటిలో కలుషిత నీరు కలవడం వలన ప్రజలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేవలం తన క్యాంప్ ఆఫీస్ కే పరిమితమయ్యారని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన బీఆర్ఎస్ నాయకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు వెంకటేష్ యాదవ్, శ్రీనివాసరావు, ఓములు, శ్యామ్ ముదిరాజ్, సత్యనారాయణ, రవీందర్ గౌడ్, బాలకృష్ణ, జంగాల దేవుడు కుమార్, వనమాల శ్రీనివాస్, రాము, వేణు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

**హైదరాబాద్ జూలై 26 (ప్రజామంటలు)**

నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను మాజీ మంత్రి, జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ జి. రాజేశం గౌడ్ కలిశారు. రాష్ట్రంలోని, జిల్లాలోని, రాజకీయాలను వివరిస్తూ, బిసిలకు, ఉద్యమకారులకు రాబోయే రోజులలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

## రైతులను నిలువు దోపిడీ చేస్తున్న దళారులు!

అక్కన్నపేట, : పంట చేతికొస్తుంది అన్న తరుణంలో దళారులు గ్రామాల్లో పాగా వేసి రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుంటారు. రైతులు కూడా అకాల వర్షాలకు, రవాణా చార్జీలకు భయపడి బయటి ధర కంటే తక్కువకు దళారులకు అమ్ముకుంటారు. ఇదే అవకాశంగా భావించిన కొందరు దళారులు మొక్కజొన్న, వరి కొనుగోలులో గోల్‌మాల్‌కు పాల్పడుతున్నారు. నకిలీ బాట్లతో తూకం వేస్తూ అన్నదాతలను నిలువునా ముంచుతున్నారు. వీటిని అరికట్టాల్సిన తూనికలు, కొలతల శాఖ అటుగా కన్నెత్తిచూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా అక్కన్నపేట మండలంలోని కుందవానిపల్లిలో ఏలేటి కొండల్‌రెడ్డి అనే రైతు అదే గ్రామానికి చెందిన ఓ వ్యాపారికి మొక్కజొన్నలను విక్రయించాడు. ముందుగానే క్వింటాల్‌కు రూ.1830 చొప్పున ధర మాట్లాడుకున్నారు. 60 కిలోల చొప్పున 110 బస్తాలు తూకం వేసి ట్రాక్టర్‌లో లోడు చేశారు. ట్రాక్టర్ వెళ్లిన తర్వాత రైతుకు అనుమానం వచ్చింది. హుస్నాబాద్‌కు వెళ్లిన తర్వాత ట్రాక్టర్‌ను ఓ వేబ్రిడ్జివద్ద కాంటా వేయగా తూకం తేడా కనిపించింది. వ్యాపారి వద్ద కాంటావేయగా 66 క్వింటాలు రాగా వేబ్రిడ్జి వద్ద కాంటా వేస్తే 69.50 క్వింటాళ్లు వచ్చింది. క్వింటాల్‌కు దాదాపు 3.5 కిలోల తేడా వచ్చింది. ఆగ్రహానికి గురైన సదరు రైతు వ్యాపారిని నిలదీయగా కాళ్లబేరానికి వచ్చి డబ్బు ఆశ చూపేందుకు యత్నించాడు. డబ్బుకు లొంగని ఆ రైతు..వ్యాపారి చేస్తున్నమోసాన్ని చుట్టుపక్కల గ్రామాల రైతులకు విషయం తెలియజేశాడు. ఆ వ్యాపారిని కుందనవానిపల్లి గ్రామపం చాయతీ వద్దకు పిలిపించి కాంటా,బాట్లను స్వాధీనం చేసుకుని పంచాయతీకి అప్పగించారు. నెలరోజులుగా కుందనవానిపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సుమారు 6 వేల బస్తాల మొక్కజొన్నలను ఆ వ్యాపారి కొనుగోలు చేసినట్లు రైతులు చెబుతున్నారు. తమ వద్ద కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాల్లో కూడా తేడా వచ్చిందని, తమకూ నష్టపరిహారంచెల్లించాలని ఆ వ్యాపారిని నిలదీశారు. గ్రామంలోని పెద్ద మనుషులు పంచాయతీ పెట్టి తూకంలో తేడా వచ్చిన రైతులకు క్వింటాల్‌కు 2కిలోల చొప్పున డబ్బును తిరిగి చెల్లించాలని అలాగే రూ.20వేల జరిమానా విధించినట్లు తెలిసింది. ఈ సంఘటనతో రైతులు అప్రమత్తమవుతున్నారు. మోసాలను అరికట్టాల్సిన అధికారుల పర్యవేక్షణ లేదని, ప్రస్తుతం ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రారంభం కావడంతో తనిఖీలను ముమ్మరం చేయాలని రైతులు కోరుతున్నారు.

## రెంజల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ

రెంజల్, : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా జిల్లా ఆరోగ్య పర్యవేక్షణ అధికారి డాక్టర్ రాజేశ్, సెక్టోరియల్ అధికారి రామారావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య.. పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తిన్న ఎస్సీ బాలుర, బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురవు తున్న సంఘటనలు పునరావృతం అవుతున్నా ఉపాధ్యాయుల్లో ఎందుకు మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇన్‌చార్జి ఎంఈవో గణేశ్‌రావును ప్రశ్నించారు. పాఠశాల పరిసర ప్రాంతాన్ని జీపీ సిబ్బందితో శుభ్రం చేయించాలని, నీరు కలుషితం కాకుండా పైప్‌లైన్ లీకేజీలను పూడ్చివేయాలని సూచించారు. ఎస్సీ బాలుర, బీసీ బాలికల హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో సేకరించిన సరుకుల నమునాలను ఐపీఎం ల్యాబ్‌కు పంపిస్తామని జిల్లా ఆరోగ్య పర్యవేక్షణ అధికారి రాజేశ్ తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీని తాత్కాలికంగా రద్దు చేశారు. విద్యార్థులను మధ్యాహ్నం భోజనానికి ఆయా హాస్టళ్లకు పంపాలని ఎంఈవోను ఆదేశించారు. రెంజల్ జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో జిల్లా సెక్టోరియల్ అధికారి రామారావు సమీక్షించారు. ఆయన వెంట రెంజల్ సర్పంచ్ రమేశ్‌కుమార్, ఎంపీడీవో శంకర్, ఇన్‌చార్జి ఎంఈవో గణేశ్‌రావు, ఆరోగ్య విస్తరణ అధికారులు ఉన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన రెంజల్ జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గంగాధర్‌ను సస్పెండ్ చేస్తూ డీఈవో దుర్గాప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. డీఈవో కార్యాలయ నుంచి మెయిల్ ద్వారా అందిన సస్పెన్షన్ ఉత్తర్వులను ఎంఈవో గణేశ్‌రావు సదరు ఉపాధ్యాయుడికి అందించారు. తరుచూ మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న ఘటననలకు ఇన్‌చార్జి ఎంఈవో, హెచ్ఎం, ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ మూడోసారి డీఈవో సస్పెన్షన్ వేటు వేశారు. ఈఏడాది ఆగస్టు 30న మధ్యాహ్న భోజనం బాగాలేదని విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన చేసినా స్పందించకపోవడంతో ఇన్‌చార్జి ఎంఈవో గణేశ్‌రావు, ఇన్‌చార్జి హెచ్ఎం గంగాధర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. నవంబర్ 18న కూడా మధ్యాహ్న భోజనం సమస్య పునరావృతం కావడంతో ఇన్‌చార్జి హెచ్ఎం రెహ్మాన్, ఉపాధ్యాయుడు అరుణ్‌ను సస్పెండ్ చేశారు. ఆ ఘటనలు మరువక ముందే మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా.. ఇందుకు బాధ్యులైన ఉపాధ్యాయుడు గంగాధర్‌ను సస్పెండ్ చేశారు.

### దళితబంధును సద్వినియోగం చేసుకోవాలి

చంపాపేట: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ నందనవనానికి చెందిన అనితకు దళితబంధు పథకం కింద మంజూరైన రూ.10లక్షలతో ఏర్పాటు చేసిన నికిత బోటిక్, సారీస్ షాప్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితబంధు పథకం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. దళితబం ధు పథకం అనేది ఎస్సీల సాధికారిత కోసం టీఎస్ ప్రభుత్వం రూపొందించిందని అన్నారు.

## మేక్ ఇన్ ఇండియాతో దేశం ముందడుగు

ఖానాపూర్, : ప్రధానిమోదీ మేక్ ఇన్ ఇండియా నినాదంతో దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని కేంద్ర పశుసంవర్ధకశాఖ మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. ఖానాపూర్‌లోని ఏఎంకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల క్రితం వరకు దేశంలో మొబైల్ కొనా లన్న ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వారిమని, ప్రస్తుతం భారత్ నుంచి ఇతర దేశాలకు మొబైళ్లు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగా మన్నారు. దేశంలో రెండు వందలకు పైగా కంపెనీలు మొబైల్ తయారు చేస్తున్నాయ న్నారు. ప్రధాని నరేంద్రమోదీ హయాంలో యుద్ధ విమానాలను సైతం తయారు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో కేంద్రం నుంచి ఒక్క రూపాయి విడుదలైతే ప్రజల కు చేరే వరకు కేవలం 15 పైసలే మిగిలేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం మోదీ అక్కడ బటన్ వేస్తే ఇక్కడ రైతుల ఖాతాలో డబ్బులు నేరుగా జమ అవుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు. కేసీఆర్ అవినీతిపై ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన సమయం ఆసన్నమైంద న్నారు. మోదీ వచ్చాక ప్రతీ నిర్ణయాలు ప్రజల అభ్యున్నతి కోసమే తీసు కుంటున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు

## రూ. 20 కోట్లు విలువైన స్థలం కబ్జాకు కుట్ర!

పటాన్‌చెరు : అమీన్‌పూర్ మండలంలో భూ మాఫియా చెలరేగిపోతున్నారు. ప్రభుత్వ భూములు, అసైన్‌మెంట్ పట్టాలు, గుడిమాన్యం భూ ములు.. కాదేదీ కబ్జాలకు అనర్హం అన్నట్టు ఆక్రమిస్తున్నారు. ఖ్రో భూములు కొన్నా.. అమ్మినా నేరమని తెలిసినా రియల్ వ్యాపారులు జోరుగా నిషేధిత భూములను చెరబడుతున్నారు. తాజాగా ఆలయానికి కేటాయించిన భూములను కబ్జా చేసేందుకు పకడ్బందీ పథకం సిద్ధం చేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో సమ్మక్క సారలమ్మ ఆలయాలు స్థానికంగా ప్రసిద్ధిగాంచినవి. మేడారంలో జాతర జరిగే సమయంలో ఇక్కడ కూడా ఉత్సవాలు నిర్వహిస్తారు. పెద్దఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ విస్తరణకు అనుకూలంగా 2007లో ప్రభుత్వం పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కేటాయించింది. భూముల ధరలు పెరగడంతో ప్రస్తుతం ఎకరం రూ. 10 కోట్లు విలువ చేసే ఆ భూమిపై అక్రమార్కులు కన్నేశారు. అమీన్‌పూర్ పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 455లో ఎకరం స్థలాన్ని ఇటీవల కొందరు మొరం పోసి చదును చేశారు. సదరు సర్వే నంబర్‌లో కొందరు గ్రామస్థులకు ప్రభుత్వం గతంలో అసైన్‌మెంట్ పట్టాలు జారీ చేసింది. ఈ సర్వే నంబర్‌ను ఆనుకునే సమ్మక్క సారలమ్మ ఆలయానికి గతంలో ప్రభుత్వం కేటాయించిన రెండెకరాల స్థలం ఉన్నది. పక్కనే ఉన్న భూమికి ఇచ్చిన అసైన్‌మెంట్ పట్టాలను అడ్డుపెట్టుకుని ఆలయ భూమిని ఆక్రమించేందుకు పథకం సిద్ధం చేశారు. హద్దులను తొలగించి చదును చేశారు. ఇదే సర్వే నంబర్‌లో 20 గుంటల భూమిని శ్మశానవాటిక కోసం కేటాయించగా.. అంతమేర భూమి తగ్గిందనే సాకుతో పక్కనే ఉన్న ఆలయ భూమిని కలిపేసుకున్నారు. అసైన్డ్‌దారుల నుంచి గుట్టచప్పుడు కాకుండా ఓ రియల్ వ్యాపారి భూమిని కొనుగోలు చేసి, పక్కనే ఉన్న ఆయల భూమిని కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆలయ కమిటీ పేర్కొన్నది. కాగా భూమిని కాపాడుకోవడానికి ఆలయ కమిటీ చేస్తున్న యత్నాలకు కొందరు పెద్దలు అడ్డుతగులుతున్నారని తెలుస్తున్నది. రెవెన్యూ సిబ్బంది అటువైపు రాకుండా ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలున్నాయి.

# పంట ఇచ్చినా.. పైకం ఇవ్వరు

గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో ఏటా వేలాది ఎకరాల్లో విత్తన పత్తి సాగు చేస్తున్నా.. రైతుల జీవితాల్లో మాత్రం ఆశించిన మార్పు రా వడం లేదు. ఆర్గనైజర్లు ఇచ్చిన సీడ్స్‌ను సాగు చేసి, పంట పండించి సకాలంలో వారికి అందజేస్తున్నా.. నెలలపాటు డబ్బులు చెల్లించడం లేదు. దాంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పంట సాగు కోసం చేసిన అప్పునకు వడ్డీలు పెరుగుతుండటంతో.. వాటిని కట్టేందుకు మళ్లీ అప్పులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి జీవితాలు కొడిగడుతున్నాయి. చేసేది లేక అప్పులు తీర్చడం కోసం మరింత ఎక్కువ మొత్తంలో పంట సాగు చేయడమో లేదా.. భూములు తనఖా పెట్టడమో.. లేక పొలాలు కౌలుకు తీసుకుని పంట సాగు విస్తీర్ణాన్ని పెంచడమో నిత్యకృత్యంగా మారింది. ఏటా అధికారులు మొక్కుబడి సమావేశాలు నిర్వహిస్తున్నా, వారు తీర్మానం చేస్తున్న అంశాలు మాత్రం అమల్లోకి రావడం లేదు. త్రైపాక్షిత ఒప్పందాల నుంచి.. సాగుచేసే రైతుకు భరోసా వంటి కార్యక్రమాల వరకూ ఏదీ సరైన పద్ధతిలో అమ లు చేయడం లేదు. సాధారణంగా డిసెంబర్‌లోనే విత్తన పత్తి రైతు చేతికి వచ్చి, అక్కడి నుంచి ఆర్గనైజర్‌కు అప్పగించే ప్రక్రియ పూర్తవుతుంది. కంపెనీలకు విత్తనాలు విక్రయించిన మూడు నెలల్లోపే జీవోటీ పూర్తయ్యి, ఆ విత్తనాలు పాస్ అయ్యాయా? లేదా ఫెయిల్ అయ్యాయా? అనే విషయం కూడా రూఢీ అవుతుంది. కానీ రైతుకు మాత్రం జూలై పూర్తయ్యే వరకు కూడా డబ్బులు సరిగా చెల్లించడం లేదు. ఇక్కడ కొన్ని కంపెనీలు మే నెలలోనే ఆర్గనైజర్లకు పేమెంట్లు చేస్తున్నప్పటికీ, ఆర్గనైజర్లు మాత్రం రైతులకు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. అప్పటికే మరో పంట కాలం ముంచుకు వస్తుండటం, విక్రయించిన విత్తనాల తాలుకు డబ్బు చేతికి రాకపోవడంతో రైతులు మళ్లీ అదే ఆర్గనైజర్ల వద్ద విత్తనాలు తీసుకుంటున్నారు. మళ్లీ పంట సాగుకు అప్పు చేస్తున్నారు. జూలైలో విత్తనాలు పాస్ అయితే ఆ రైతుకు పేమెంట్ వెళ్తుండగా, ఫెయిల్ అయిన రైతుకు మాత్రం మొం డిచేయి చూపుతున్నారు. దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వేరే పంటలు సాగుచేయలేక విత్తన పత్తిపైనే ఆధారపడుతున్నారు. డిసెంబర్‌లో పత్తి విత్తనాలను రైతులు ఆర్గనైజర్‌కు అందజేస్తారు. అప్పటి నుంచి మూడు నెలల్లోపే కంపెనీలకు పంపించి, వారి ఫీల్డ్స్‌లో జీవోటీ(గ్రో అవుట్ టెస్టు) పూర్తవుతుంది. ఈ ప్రక్రియలోనే ఆ విత్తనాలు నాణ్యంగా ఉంటే.. పంట బాగా వస్తుంది. వాటిని కంపెనీలు ప్రాసెస్ చేసి, కమర్షియల్ క్రాఫ్ కోసం తమ బ్రాండ్‌లతో లేదా విత్తన విక్రయ కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతాయి. ఒకవేళ జీవోటీలో విత్తనాల నాణ్యత సరిగా లేకపోయి, పంట రాకుంటే వాటిని ఫెయిల్ విత్తనాలుగా పరిగణిస్తారు. ఆ విత్తనాలను తిరిగి ఆర్గనైజర్లకు, వారి నుంచి రైతులకు అప్పగించాల్సి ఉంటుంది. మొత్తం జీవోటీ ప్రక్రియ పూర్తయ్యేటప్పటికీ మార్చి నెల పూర్తవుతుంది. ఏప్రిల్‌లో ఆయా కంపెనీలు పాసో.. ఫెయిలో నిర్ణయించి.. రైతుల డబ్బులు ఆర్గనైజ ర్లకు పంపించాల్సి ఉంటుంది. కొన్ని కంపెనీలు యథా ప్రకారం ఏప్రిల్ లేదా మే నెలల్లోనే ఆర్గనైజర్లకు డబ్బులు పంపిస్తుండగా, మరికొన్ని కంపెనీలు చెల్లింపుల్లో తాత్సారం చూపుతున్నాయి. ఇక ఆర్గనైజర్లు డబ్బులు చెల్లించని కంపెనీలను సాకుగా చూపి.. చెల్లించిన కంపెనీల డబ్బులు కూడా రైతులకు ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి. జీవోటీ అయిపోయిన నాలుగు నెలలకు కానీ పాస్ అయిన రైతులకు

డబ్బులు చెల్లించడం లేదు. అలాగే కంపెనీలు విత్తనాలను తీసుకునేట ప్పుడు ఒక్కో కేజీ ప్యాకెట్‌పై రూ. 100 చొప్పున ఆర్గనైజర్లకు చెల్లిస్తుంది. వారు వాటిని కచ్చితంగా రైతులకు చెల్లించాల్సి ఉంటుంది. కానీ పలువురు ఆర్గనైజర్లు ఆ డబ్బులను కూడా చెల్లించడం లేదని తెలు స్తోంది. పంట సాగు చేసే సమయంలో రెండు లేదా మూడు సార్లు కంపెనీలు అడ్వాన్సు లేదా పెట్టుబడి రూపంలో రైతులకు డబ్బులు ఇ స్తుంది. పంట చేతికి వచ్చిన తర్వాత.. పాస్ అయితే ఆ డబ్బులను రైతుల అమౌంట్‌లో నుంచి తీసుకుంటుంది.

ఫెయిల్ అయితే మాత్రం ఆ మొత్తం భారం రైతుపైనే పడుతుంది. కానీ వాటిపై కూడా ఆర్గనైజర్లు అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఏళ్లుగా విత్తన పత్తి సాగులో ఉన్న రైతుల జీవితాల్లో మార్పులు రావడం లేదు.

## సివిల్ కేసులు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి

నారాయణపేట : సివిల్ కేసులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ఎస్పీ వెంకటేశ్వర్లు ఫిర్యాదుదారులను కోరారు. ఎస్పీ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించగా ఎస్పీ పాల్గొని బాధితులను నుంచి ఏడు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీస్ అధికారులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కుటుంబ గొడవలకు సంబం ధించి కౌన్సెలింగ్ ఇవ్వాలని, భూములకు సంబంధించిన ఫిర్యాదులను కోర్టు ద్వారా పరిష్కరించుకునేలా చూడాలని సిబ్బం దిని ఆదేశించారు. దర్యాప్తు అంశాలను బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. పజా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని మరికల్ ఎస్ఐ హరిప్రసాద్ పేర్కొన్నారు. పీఎస్ పరిధిలోని సెక్షన్ ఇన్‌చార్జి పోలీస్ అధికారులకు వీసీ ద్వారా ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పీఎస్‌లోని సెక్షన్ ఇన్‌చార్జిలు పీఎస్ పరిధిలోని పరిస్థితులు, వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉ ండాలన్నారు. ఎస్‌హెచ్‌వోతో పాటు అందరి అధికారులను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలన్నారు.

## తల్లిదండ్రుల బాధ్యత కన్నబిడ్డలదే

నారాయణపేట : వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాగోగులు చూసుకునే బాధ్యత కన్నబిడ్డలదేనని కలెక్టర్ శ్రీహర్ష పేర్కొన్నారు. వయో వృద్ధులు తమ సమస్యలను ప్రభుత్వానికి చెప్పేందుకు ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ వెబ్ పోర్టల్‌ను కలెక్టర్ తన చాంబర్‌లో ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రుల పోషణపై నిర్లక్ష్యం వహిస్తే వారి పిల్లలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేశామన్నారు. వయో వృద్ధులు నేరుగా ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాలని లేదా ఈఎస్ఎస్ ఇన్‌జోర్ సిటిజన్స్.సీజీజీ. జీఓవీ.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, టోల్ ఫ్రీ నంబర్ 14567కు కాల్ చేయాలని కలెక్టర్ కోరారు. సమాచారం అందుకున్న సిబ్బంది నేరుగా జిల్లాలో వయో వృద్ధులను ఆశ్రమానికి తరలిస్తారన్నారు. అంతకుముందు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి భూ సమస్యలు, దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై ఫిర్యాదులను స్వీకరించి మాట్లాడారు. భూములకు సంబంధించి మార్పులు చేర్పులు తదితర అంశాలపై ధరణి పోర్టల్‌లో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవా లన్నారు. కోస్గి మునిసిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సంబంధిత మునిసిపల్, ఇంజనీరింగ్ అధికారులతో

సమీక్షించారు. రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయం, బస్టాండ్ ఆవరణలో రూ.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. రూ.80 లక్షలతో బృందావన్ కాలనీలో పార్కు, రూ.40 లక్షలతో బ్యాట్‌మెంటన్ కోర్టు పనులు, రూ.1.80 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, రూ.మూడు కోట్లతో బంధం చెరువు మినీ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు చేయా లన్నారు. సంబంధిత పనుల పూర్తికి అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, కమిషనర్ శశిధర్, ఏఈ జ్ఞానేశ్వర్‌రెడ్డి, ఆయా శాఖల ఇంజనీయర్లు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

భూదాన్‌పోచంపల్లి, : కేంద్రంలోని బీజేపీ సర్కారు అవలంభిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో భాగంగా పెద్దరావుపల్లి గ్రామంలో నిర్వహించిన సీపీఐ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మతతత్వ బీజేపీ ప్రభుత్వరంగ సంస్థలైన విమానయాన, రైల్వే, టెలికం, బ్యాంకింగ్ రంగాలను ప్రైవేటు పరం చేసి, కార్పొరేట్ శక్తులైన ఆదాని, అంబానీ లాంటి వారికి అప్పజెప్పిందన్నారు. ప్రజల పక్షాన నిలిచే వామపక్ష రైతు సంఘాలు ఒక ఏడాదిపాటు పోరాడి 725 మంది రైతులు ప్రాణత్యాగం చేసి వ్యవసాయ నల్లచట్టాలను రద్దు చేసేవరకు పోరాటాలు సాగించి విజయం సాధించాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం గద్దె దిగేవరకు ప్రజాపోరాటాలు సీపీఐ పక్షాన సాగిం చాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఒక నెల రోజుల పాటు ఏప్రిల్ 14నుంచి మే 14 వరకు వివిధ రూపాల్లో ప్రచారాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గోదల్ల నాగభూషణ్ మాట్లా డుతూ మండల ప్రజలు, మేధావులు, విద్యార్థులు, యువకులు, రైతులు,

వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరై ఈనెల 6, 7 తేదీల్లో జరిగే రెండు రోజుల బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బోడ సుదర్శన్, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు యాదయ్య, సీపీఎం మండల కార్యదర్శి గోడల్ల నాగభూషణ్, సీపీఐ నాయకులు బీమగాని నర్సింహ, సుర్కంటి సాయిరెడ్డి, మిర్యాల కృష్ణమూర్తి, సంగెం గణేష్, పొన్నమోని కృష్ణ, పర్వతం రంగయ్య, నరసింహ, యాదగిరి పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపులో జాప్యంతో రైతులకు ఇక్కట్లు

చౌటుప్పల్ : కొనుగోలు కేంద్రాలలో తూకాలు వేసిన ధాన్యం తరలింపు, అన్‌లోడింగ్‌లో జరుగుతున్న తీవ్ర జాప్యంతో రైతులు ఇబ్బందులు నానా పడుతున్నారని చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు. ధాన్యం లిఫ్టింగ్, అన్ లోడింగ్‌ల లో జరుగుతున్న జాప్యం పై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో ? చైర్మన్ దామోదర్‌రెడ్డి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లల తూకాలు వేసిన ధాన్యాన్ని సకాలంలో లిఫ్టింగ్ చేయకపోవడం, మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్‌లోడింగ్ చేయకుండా జాప్యం చేయడం వంటి సమస్యలతో అనేక ఇబ్బందులు పడవలసి వస్తోందని ఆయన అన్నారు. తూకాలు వేసిన ధాన్యాన్ని వెంట వెంట లిఫ్టింగ్ చేయక పోవడంతో ఇతర రైతులకు చెందిన ధాన్యాన్ని తూకాలు వేయించలేక పోతున్నామని, తూకాలు వేసిన ధాన్యం రోజుల తరబడి లిఫ్టింగ్, అన్‌లోడింగ్ జరగక పోవడంతో కిలోల కొద్ది తరుగు వస్తోందని, ఈ తరుగును ఎవరు భరించాలని ఆయన ప్రశ్నించారు. వీటికి తోడుగా తూకాలు వేస్తున్న హమాలీలకు కూడ కనీస కూలి గిట్టుబాటు కావడం లేదని, లిఫ్టింగ్, అన్‌లోడింగ్ సమస్యలు కొనసాగిన పక్షంలో చివరకు తూకాలు వేసేందుకు హమాలీలు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకాలు వేసిన ధాన్యాన్ని తరలించేందుకు కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తి వద్ద సరిపడా లారీలు లేవని, కాంట్రాక్టర్‌కు జవాబుదారీ తనం లేకపోవడంతో ట్రాన్స్‌పోర్టింగ్ సమస్య తలెత్తుతోందని ఆయన అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. మండలంలోని 15 కొనుగోలు కేంద్రాల ద్వారా 410 మంది రైతుల నుంచి 44, 608 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. సమీక్షలో ఏవో ఎం. నాగరాజు, ఏఇవోలు వెన్నెల, శంకరయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు పబ్బతి వెంకటయ్య, దౌడి శ్రీశైలం, మిల్లర్లు పాల్గొన్నారు.

## ఆర్వోబీ సర్వీసు రోడ్లు పూర్తయ్యేదెన్నడు ?

గద్వాల: పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా ఏర్పాటు చేయా ల్సిన సర్వీసు రోడ్డు పనులు ఏళ్ల తరబడి కొనసాగుతుండటం వాహన దారు లకు ఇబ్బందిగా మారింది. 2014లో మంజూరైన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను ఏడాది ఆలస్యంగా 2015లో ప్రారంభించారు. అంతకు ముందే ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాల్సిన సర్వీసు రోడ్లను నామమాత్రంగా వేసి వదిలేశారు. ఆర్వోబీ నిర్మాణం కోసం ప్రధాన రహదారిని మూసివేయడం వల్ల అయిజ – మల్దకల్ వైపు వెళ్లే వాహ నాలన్నీ సర్వీసు రోడ్డు మీదుగా ప్రయాణించాల్సి రావడంతో ఏడాది తిరిగేసరికి తాత్కాలిక రోడ్లు గుంతలమయమయ్యాయి. వర్షాకాలంలో గుంత ల్లో ఆగే నీటితో రోడ్డంతా జలమయం అవుతోంది. అలాగే వేసవిలో దుమ్ము, ధూళి నిండిపోవడంతో ఈ మార్గంలో ఉన్న దుకా ణాలన్నీ వ్యాపారాలు సాగక మూతపడిపో యాయి. అడపాదడపా తాత్కా లిక మరమ్మతులు చేయ డం తప్ప ఆర్వోబీకి ఇరువైపులా ఉ ండే సర్వీసు రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయలేదు. ఆర్వోబీ ఎడమ భాగంలో జిల్లా ఆస్పత్రి నుంచి అండర్ ట్రర్నింగ్ పాయింట్ వరకు అప్పట్లో జోరుగా సాగిన దుకాణాలు, రోడ్డు సమస్యతో మూతబ డ్డాయి. దీంతో పాటు ఆ దుకాణాల వెనుక భాగంలో ఉన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో ఆ ప్రాంతంలో ఉన్న కుటుంబాలు కాలనీని వీడి వెళ్లాయి. దీనికి తోడు రెండవ రైల్వేగేటు వైపు నుంచి ఈ కాలనీలోకి వచ్చే రోడ్డును సగం వరకే నిర్మించారు. దీంతో కాలనీలోకి వచ్చేందుకు సరైన దారి లేక విలువైన ప్లాట్లు ఖాళీగా ఉండిపోయాయి. లక్షల రూపాయలు ఖర్చుచేసినిర్మించుకునే ఇళ్లలోనూ ఉండేం దుకు ఎవరూ ఇష్టపడటం లేదు. మరోవైపు ఆర్వీబీకి కుడిభాగంలో సత్యసాయి కాలనీ నుంచి పరమాల భీమన్న పెట్రోలు బంకు వరకు రోడ్డులేక ఈ మార్గం లో ఉన్న అనేక దుకాణాలు మూతబడ్డాయి. ఆర్వీబో సర్వీసు రోడ్లకు ఇ రువైపులా డ్రైనేజీలు ఏర్పాటు చేయాల్సి ఉందన్న కారణంతో దాదాపు రేండేళ్ల పాటు పనులు నిలిచిపోయాయి. డ్రైనేజీల నిర్మాణం పూర్తయి ఏడాది దాటినా, రోడ్డు పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఆర్వోబీకి ఆనుకుని ఉన్న ప్రైవేటు బిల్డింగ్‌లో గడిచిన మూడేళ్లుగా తెలంగాణ ప్రభుత్వ బీసీ స్టడీ సర్కిల్ నిర్వహిస్తున్నారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వందలాది మంది ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. వీరంతా ప్రతీ రోజు ఇదే కాలనీ, ఇవే రోడ్లు మీదుగానే రావాల్సి ఉంటుంది. చిన్న వర్షం వచ్చినా, ఈ రోడ్డంతా బురదమయంగా మారుతుండటంతో శిక్షణ కేంద్రానికి వచ్చే వారు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సర్వీసు రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాల ని కాలనీవాసులు, వాహనదారులు, వ్యాపారులు కోరుతున్నారు.

## రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

వనపర్తి : పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తరణ పనులను ఆయన మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఇప్పటికే దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశారు. మిగిలిన పనలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కర్నూల్ రోడ్, పాన్‌గల్ రోడ్, కొత్తకోట

రోడ్‌లో మిగిలిన పనులను కూడా వారంలో పూర్తి చేయాలన్నారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తా నుంచి రామ టాకీస్ వరకు కేవలం నాలుగు ఇళ్లు తొలగించ కపోవడంతో పనులు ఆలస్యం అవుతున్నాయని, ఆ ఇళ్ల యజమానులతో స్వయంగా మాట్లాడి విస్తరణ పనులకు సహకరిం చాలని కోరినట్లు చైర్మన్ గట్టు యాదవ్ కలెక్టర్‌కు తెలిపారు. దీంతో వారు సాను కూలంగా స్పందించారని, విర్తరణ పనులకు అన్ని రాజకీయ పార్టీలు కూడా సహకరిస్తున్నాయని అన్నారు.

రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదాతలు అవుతారని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్క రించుకుని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రా రంభించారు. రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ ట్యూన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రక్తదానం చేసినవారిని అభి నందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు గోపాల్, రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్, వైస్ చైర్మన్ అమర్, చీర్ల కృష్ణ సాగర్, డీపీవో సురేష్, ఎమ్మార్వో రాజేందర్‌గౌడ్, మేఘారెడ్డి, జాకీర్ హుస్సేన్, మునిసిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, డాక్టర్ చైతన్యగౌడ్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

### విత్తనపత్తి రైతులకు డబ్బు చెల్లించాలి

గద్వాల : విత్తనపత్తి సాగు చేసిన రైతులకు వెంటనే డబ్బు చెల్లించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి (ఎన్‌హెచ్‌పీఎస్) జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ కంపెనీలు, ఆర్గనైజర్లను డిమాండ్ చేశారు. ఫెయిల్ అయిన విత్తనాలకు మళ్లీ నమూనాలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. 2022–23 సాగు సంవత్సరానికి సంబంధించి కంపెనీలు ఇప్పటికే డబ్బు చెల్లించాయని తెలి పారు. ఆ మొత్తాన్ని రైతులకు ఎందుకివ్వడం లేద ని ప్రశ్నించారు. దీంతో పాటు పంట సాగు కోసం కంపెనీలు ఇచ్చిన అడ్వాన్స్‌పై వడ్డీ వసూలు చేస్తూ, రైతులను దోపిడీ చేస్తున్న ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది సాగు చేసిన విత్తనపత్తిని డిసెంబరులోనే ఆర్గనైజర్లకు అప్పగించారని తెలిపారు. జీవోటీ నిర్వహణకు గరిష్ఠంగా 90 రోజుల సమయం ఉన్నప్పటికీ పూర్తి స్థాయి పేమెంట్లను జూలై వరకు ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో వ్యవసాయశాఖ అధికారులు స్పం దించి ఆర్గనైజర్లపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర

గద్వాల : ప్రజాస్వామ్యంలో మీడియా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తోం దని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య విలేకరులు వారధిగా పని చేస్తున్నారని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. వారి సమస్యల పరిష్కా రా నికి తన వంతు కృషి చేస్తామని చెప్పారు. పట్టణం లోని అక్షయ బంక్వెట్ హాల్‌లో నిర్వహిం చిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహా సభలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మెజిస్ట్రేట్, ఎగ్జిక్యూటివ్, జుడిషియల్ అనేవి మూడు స్తంభాలుగా ఉంటే, నాలుగవ స్తంభంగా మీడియా కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. విలేఖరులకు ఇళ్ల స్థలాల కోసం వివిధ మండలాల నుంచి దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఎమ్మెల్యేల సహకారంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇస్తామని తెలిపారు. అంతకు ముందు టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో విలేకరులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుడిపల్లి శ్రీనివాసులు, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు దత్తు, వన పర్తి జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్, జోగులాంబ గ ద్వాల అధ్యక్షుడు ధరూర్ శ్యామ్, ప్రధాన కార్యదర్శి సిరాజు ద్దీన్, వార్త బ్యూరో కొండన్న, హరి కృష్ణ, మురళి, శ్రీనివాసులు, పురేందర్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మహాసభలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి (వెలుగు) ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ (సాక్షి),

ఉపాధ్యక్షులుగా మధు (ఆంధ్రప్రభ), దౌలత్, మద్దిలేటి (ఆంధ్రజ్యోతి), వెంకటేష్ (వార్త), జిల్లా సంయుక్త కార్యదర్శిగా ముస్తఫా (మన తెలంగాణ), నాగేశ్వర్‌రెడ్డి (ఆంధ్రజ్యోతి), వరప్రసాద్ (మున్సిఫ్ టీవీ) గోపాల కృష్ణ, కోశాధికారిగా చుక్కా సుదర్శన్ (మన తెలంగాణ), ఈసీ మెంబర్లుగా మోనయ్య, రవి, వెంకటేశ్వర్ శెట్టి, శ్రీనివాస్‌రెడ్డి, రవి, ఇలియాస్, సాధిక్, శేషులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారిని రాష్ట్ర నాయకులు అభినందించి సత్కరించారు.

# దళపతి 'లియో' బజ్ తెలుగులో ఎందుకు

దళపతి విజయ్ గురించి ఇప్పుడే తెలుగు ప్రేక్షకుల కు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ట్యాలెంటెడ్ ఏ.ఆర్.మురుగదాస్ తెరకెక్కించిన తుపాకి తెలుగు అనువాదంతో ఇక్కడా తనదైన ముద్ర వేశాడు. ఈ సినిమా ని థియేటర్లకు వెళ్లి జనం ఎక్కువగా చూడకపోయినా ఓటీటీ లు టీవీ చానెళ్లలో చూశాక విజయ్ లోని ఎనర్జీకి స్పెల్ బౌండ్ అయ్యారు. అంతకుముందు విజయ్ కి చెందిన చాలా అనువాద సినిమాలు రిలీజైనా కానీ తుపాకి వేసిన ముద్ర వేరే లెవల్. ఆ తర్వాత మాస్టార్ సినిమా తోను తెలుగు ప్రేక్షకుల మైండ్ సెట్ ని నెమ్మదిగా ప్రభావితం చేశాడు. అయితే తెలుగు లో అంతకంత కు తన మార్కెట్ రేంజు ను పెంచుకోవాలన్న విజయ్ ఎత్తుగడ మాత్రం పూర్తిగా ఫలించడం లేదు. అతడి సినిమాల కు భారీ గా వెచ్చించి రైట్స్ కొనుగోలు చేసేందుకు ఇక్కడ ఎవరూ అంతగా ఆసక్తి చూపడం లేదు. అయితే విక్రమ్ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన లోకేష్ కనగరాజ్ నుంచి వస్తున్న సినిమా గా విజయ్ లియోకి అంతో ఇంతో బజ్ ఉందనేది వాస్తవం. అయితే లియో సినిమా కి తెలుగులో మాత్రం బజ్ ఏమంత లేదు. కానీ తమిళంతో పాటు ఓవర్సీస్ కేరళ లో ఈ సినిమా ప్రీరిలీజ్ బిజినెస్ అద్భుతంగా సాగిందంటూ ప్రచారం సాగుతోంది. విజయ్ లియో ఓవర్సీస్ – కేరళ ప్రీ–రిలీజ్ బిజినెస్లో ఆల్ టైమ్ నంబర్ 1 తమిళ చిత్రంగా నిలిచిందని తమిళ మీడియా లో కథనాలొస్తున్నాయి. లియో ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో ఒకటి. ఈ సినిమా పై తమిళనాట అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఓవర్సీస్ – కేరళ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ హక్కులు అమ్ముడయ్యాయ ని తెలిసింది. ఈ చిత్రం ఓవర్సీస్ బిజినెస్ రూపంలో రూ. 60 కోట్లు .. కేరళ రైట్స్ రూపంలో రూ. 16 కోట్లు రాబట్టిందని సమాచారం. కేరళ లో రజనీకాంత్ల 2.0 ప్రీ–రిలీజ్ బిజినెస్ ను 'లియో' అధిగమించి అత్యంత భారీ ధర కు అమ్ముడైన తమిళ చిత్రంగా నిలిచింది. ఓవర్సీస్ రికార్డుల్ని తిరగేస్తే.. ఖీఖీఖీ –సాలార్ తర్వాత దక్షిణ భారత చిత్రాలలో 'లియో' మూడవ స్థానంలో ఉందని సమాచారం. ప్రీ–రిలీజ్ బిజినెస్ లో భారీ మొత్తాన్ని సంపాదించిన తమిళంలో మొదటిది. 'లియో' ఓవరాల్ ప్రీ–రిలీజ్ బిజినెస్ లో రూ. 350 కోట్లకు పైగా సాధించిందని కూడా కొన్ని తమిళ మీడియాల్లో ప్రచారమవుతోంది. ఈ చిత్రం ఇప్పటికే మేకర్స్ కి లాభదాయకంగా ఉన్నా కానీ పంపిణీ వర్గాల ను థియేటర్ల నుంచి వచ్చే రెవెన్యూ ఆదుకోవాల్సి ఉంటుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ అందుకోబోతోందోనన్న ఉత్కంఠ అందరిలో ను ఉంది. ప్రస్తుతం లియో సినిమా షూటింగ్ చెన్నై లో జరుగుతోంది. విజయ్– అర్జున్ సర్జాలకు సంబంధించిన సన్నివేశాల ను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామా కథాంశంతో లియో తెరకెక్కుతోంది. ఇందులో విజయ్ క్రూరమైన గ్యాంగ్ స్టర్ గా కనిపించనున్నాడు. ఈ చిత్రం లో త్రిష– సంజయ్ దత్– అర్జున్ సర్జా– గౌతమ్ మీనన్ – ప్రియా ఆనంద్– మన్సూర్ అలీ ఖాన్– మాథ్యూ థామస్– శాండీ కూడా ఉన్నారు. మరికొందరు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ ని విజయ్ పుట్టిన రోజు సందర్భంగా జూన్ 22న విడుదల చేయనున్నారు. అయితే లియో కి ఇప్పటి వరకూ తెలుగు లో ప్రచార హైప్ లేనే లేదు. ఈ సినిమాని పాన్ ఇండియా రిలీజ్ కి సిద్ధం చేస్తున్నప్పుడు చేయాల్సిన హంగామా హడావుడి ఏమాత్రం లేకపోవడం కూడా ఒక రకంగా మైనస్ అని చెప్పాలి.

# నిఖిల్ తో పోటీ పడుతున్న కియారా..!

పాన్ ఇండియా హీరోలు చాలా మంది ఉన్నారు. కానీ పాన్ ఇండియా హీరోలు చాలా అరుదు. వారిలో మాత్రం కియారా అద్వాణీ పేరు ముందుగా వినపడుతుంది. ఇటు టాలీవుడ్ లోనూ ఇటు బాలీవుడ్ లోనూ ఆమెకు చాలా క్రేజ్ ఉంది. మంచి ఫ్యాన్ బేస్ కూడా ఉంది. ఆమె ఛాన్సులు కూడా రెండు ఇండస్ట్రీల్లోనూ అందుకుంటూ కెరీర్ లో దూసుకుపోతోంది. ప్రస్తుతం కియారా తెలుగులో రామ్ చరణ్ తో నటిస్తోంది. ఈ మూవీకి గేమ్ ఛేంజర్ అనే పేరు కూడా ఖరారు చేశారు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. మరో వైపు హిందీలో కార్తీక్ అయాన్ తో కలిసి సత్యప్రేమ్ కీ కథ మూవీలో నటిస్తోంది. ఈ మూవీ ట్రైలర్ ఇటీవలే విడుదల చేశారు. మూవీ ట్రైలర్ అందరినీ విపరీతంగా ఆకట్టుకుంటోంది. వీరిద్దరూ గతంలో భూల్ భూలాయా సినిమాలో నటించారు. ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్ లో వస్తున్న ఈ సత్య ప్రేమ్ కీ కథ మూవీ ప్రేక్షకుల ముందుకు రావడాని రెడీ అయ్యింది. ఈ సినిమా ఈనెలాఖరుకి అంటే జూన్ 29వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీతో ఆమె టాలీవుడ్ హీరో నిఖిల్ తో పోటీపడుతుండటం విశేషం. నిఖిల్ స్పై మూవీ కూడా జూన్ 29వ తేదీనే విడుదల అవుతుండటం విశేషం. నిఖిల్ కూడా కేవలం టాలీవుడ్ హీరో అని చెప్పలేం. ఆయన కూడా కార్తికేయ 2 తో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. కార్తికేయ2 కేవలం నార్త్ జనాలకు బాగా నచ్చింది. అక్కడే రూ..100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాతో ఆయన క్రేజ్ పెరిగిపోయింది. దీంతో నిఖిల్ స్పై సినిమా విషయంలో అక్కడ కూడా క్యూరియాసిటీ పెరిగింది. సినిమా స్టోరీ కూడా ఇంట్రస్టింగ్ గా సుభాష్ చంద్రబోస్ జీవిత కథకు సంబంధించినది కావడంతో సర్వత్రా ఆసక్తి చూపిస్తున్నారు. మరి ఈ ఇద్దరు పాన్ ఇండియన్ స్టార్స్ ఒకేసారి థియేటర్స్ ముందుకు వస్తూ ఒకరితో మరొకరు పోటీ పడుతున్నారు. మరి వీరిద్దరిలో ఎవరు విజయం సాధిస్తారో చూడాలి.

# ఇద్దరు భామలతో మెగాస్టార్ దద్దరిల్లే డ్యాన్స్

మెగాస్టార్ చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని కుర్ర హీరోలందరికీ తన చరిష్మా ఏమాత్రం తగ్గలేదని మీ అందరికీ పోటీగా నేనుంటానని వార్నింగ్ ఇచ్చిన ట్టు అయింది. ఇక ఈ సినిమా తర్వాత ఆయన చేస్తున్న దాదాపు అన్ని సినిమాల మీద ఆసక్తి ఏర్పడుతుంది. ఇక ఆయనతో సినిమాలు చేస్తున్న దర్శక నిర్మాతలు సైతం కాస్త బడ్జెట్ పెంచిన పర్వాలేదు ఆ బడ్జెట్ పెంచిన మేరకు వసూళ్లు రాబట్టుకున్నా మని ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతానికి మెగాస్టార్ చిరంజీవి మెహర్ రమేష్ దర్శకత్వంలో ఒక మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ లో నటిస్తున్నారు. ఆ సినిమాకి భోళా శంకర్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. తమిళంలో అజిత్ కుమార్ నటించిన వేదాళం సినిమాకు ఇది రిమేక్ గా తెరకెక్కుతుంది. సూపర్ హిట్ గా నిలిచిన అజిత్ సినిమాని ఇప్పుడు తెలుగులో భోళా శంకర్ పేరుతో రీమేక్ చేస్తున్నారు. ఆగస్టు 11వ తేదీన ఈ సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్ ప్రారంభిం చింది సినిమా యూనిట్. మరో పక్క సినిమా ప్రొడక్షన్ కూడా చివరి దశలో ఉంది. ప్రస్తుతానికి ఈ సినిమా యూనిట్ చిరంజీవి తమన్నా ఇద్దరి మీద ఒక మంచి మాస్ సాంగ్ షూట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ సాంగ్ లో తమన్నా భాటియాతో పాటు కీర్తి సురేష్ కూడా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సాంగ్ కి శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. ఇక ఈ పాటకు తమన్నా కీర్తి సురేష్ మెగాస్టార్ చిరంజీవి ముగ్గురు కలిసి కాలు కదపబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఇప్పటికే ఈ మధ్యనే సినిమా ప్రమోషన్స్ ప్రారంభించిన సినిమా యూనిట్ భోళా మేనియా పేరుతో మొదటి పాట విడుదల చేసింది. స్వర సాగర్ మహతీ అందించిన ఈ పాట మంచి మ్యూజికల్ హిట్టుగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ఈ సినిమాని అనిల్ సుంకర ఏకే ఎంటర్టైన్మెంట్స్ మీద భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై భారీ అంచనాలు అయితే నెలకొన్నాయి.

# ఒకప్పటి ఈ హీరోయిన్ ఎవరో గుర్తు పట్టారా.?

తెలుగు రాష్ట్రాలతో అలాగే తెలుగు సినీ ఇండస్ట్రీ తో ఏమాత్రం సంబంధం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి సినీ ప్రేక్షకుల మదిని దోచుకున్న నటీనటులు టాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో చాలామంది ఉన్నారు. అయితే 2010వ సంవత్సరంలో తెలుగు ప్రముఖ స్టార్ హీరో నేచురల్ స్టార్ నాని మరియు దర్శకుడు తాతినేని సత్య తదితరుల కాంభినేషన్ లో తెరకెక్కిన భీమిలి కబడ్డీ జట్టు ఇప్పటికీ టాలీవుడ్ ప్రేక్షకులకు బాగానే గుర్తుంటుంది. ఈ చిత్రంలో హీరోయిన్ గా నటించి టాలీవుడ్ సినీ ప్రేక్షకులను కట్టి పడేసిన బ్యూటిఫుల్ మలయాళీ హీరోయిన్ శరణ్య మోహన్ కూడా ఈ కోవకే చెందుతుందని చెప్పవచ్చు. అయితే నటి శరణ్య మోహన్ ఈ చిత్రంలో కనిపించిది తక్కువ సమయమే అయినప్పటికి తన అందం కట్టు బొట్టు అభినయంతో మతి పోగొట్టింది. ఈ చిత్రం శరణ్య మోహన్ కి మంచి ఆఫర్లు తలుపు తట్టినప్పటికి కథల విషయంలో సరైన నిర్ణయం తీసుకోక పోవడం అలాగే తెలుగు సినీ పరిశ్రమపై పెద్దగా దృష్టి సారించక పోవడం వంటివాటి కారణంగా పెద్దగా క్లిక్ కాలేక పోయింది. దీంతో కొంతకాలం తర్వాత ఈ అమ్మడి కెరియర్ చప్పగా సాగింది. దాంతో తన వైవాహిక జీవితం పై దృష్టి సారించింది. ఈ క్రమంలో తన చిన్ననాటి స్నేహితుడు అరవింద్ కృష్ణన్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. కాగా అరవింద్ కృష్ణన్ డాక్టర్ వృత్తి చేపట్టి బాగానే సెటిల్ అయ్యాడు. ప్రస్తుతం శరణ్య మోహన్ కి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఐతే పెళ్లయిన తర్వాత నటి శరణ్య మోహన్ కుటుంబ భాధ్యతలు చక్కబెట్టే పనిలో పడటంతో మళ్లీ సినిమా ఇండస్ట్రీకి సమయం కేటాయించ లేకపోయింది. కాగా ప్రస్తుతం తన పిల్లల ఆలనాపాలనా చూసుకుంటూ ఇంటి పట్టునే ఉంటోంది. కానీ సోషల్ మీడియా లో మాత్రం బాగానే యాక్టి?వ్ గా ఉంటూ అప్పుడప్పుడూ తనకు సంబందించిన ఫోటోలు తన పిల్లలతో కలిసి దిగిన ఫోటోలు ఫన్నీ వీడయోలు వంటివి షేర్ చేస్తూ ఉంటోంది. దీంతో చాలామంది ఫ్యాన్స్ సినిమా ఇండస్ట్రీ కి మళ్ళీ రీ ఎంట్రీ ఎప్పుడని అడుగుతున్నా శరణ్య మోహన్ మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదు. ఈ విషయం ఇలా ఉండగా నటి శరణ్య మోహన్ తెలుగులో విలేజ్ లో వినాయకుడు కళ్యాణ్ రామ్ కత్తి భీమిలి కబడ్డీ జట్టు హ్యాపీ హ్యాపీగా తదితర చిత్రాల్లో నటించింది. ఇక తమిళ్ కన్నడ తదితర భాషలలో కూడా దాదాపుగా 15కి పైగా చిత్రాల్లో నటించింది.

# పక్కా తెలంగాణ ఫ్లేవర్.. ట్రెండింగ్‌లో ఇంటింటి రామాయణం ట్రైలర్

రాహుల్ రామకృష్ణ , నవ్య స్వామి, నరేశ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ప్రాజెక్ట్ ఇంటింటి రామాయణం. సురేష్ నరెడ్ల దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన ఇంటింటి రామాయాణం టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ మూవీ ట్రైలర్‌ను సిద్దు జొన్నలగడ్డ లాంఛ్ చేసిన విషయం తెలిసిందే.తెలంగాణలోని ఓ విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే కథాంశంతో సినిమా రాబోతున్నట్టు ట్రైలర్‌తో చెప్పేశాడు డైరెక్టర్. ఈ చిత్ర ట్రైలర్ విడుదల చేసిన కొన్ని గంటల్లోనే మిలియన్‌కుపై వ్యూస్ రాబట్టి.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. హీరోహీరోయిన్ల లవ్ ట్రాక్, గ్రామంలోని కొందరు స్నేహితుల మధ్య వచ్చే సన్నివేశాలు, నరేశ్ ఇంట్లో బంగారం పోయిన తర్వాత జరిగే ఫన్నీ ఎలిమెంట్స్ తో సాగుతున్న ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.చివరలో బలగం ఫేం సుధాకర్ రెడ్డి.. ఇది అందరి ఇళ్లలో ఉండే రామాయణమే అంటున్నాడు. మొత్తానికి ఫన్, సీరియస్ ఎలిమెంట్స్ తో సాగే ఈ సినిమా పక్కా తెలంగాణ ఫ్లేవర్‌లో వినోదాన్ని అందించడం ఖాయమని అర్థమవుతోంది. ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, మారుతి టీం సమర్పణలో.. ఎఎజ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి నిర్మిస్తున్నారు. కళ్యాణ్ మాలిక్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. గంగవ్వ, సురభి ప్రభావతి, అంజి మామ, బిత్తిరి సత్తి ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# శ్రియని తల్లిదండ్రులు ఇబ్బంది పెట్టినవారే....!

చదువు పేరుతో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురవుతున్నారో? ప్రతీ ఏటా ఫలితాలు రిలీజ్ అయినప్పుడు చూస్తూనే ఉన్నాం. మార్కులు ఎక్కువ రాలేదని..ఫెయిలయ్యామని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చదువు పేరుతో తెలిసో..తెలియకో తల్లిదండ్రులు..టీచర్లు తెస్తున్న ఒత్తిడి భరించలేక ఇలా మధ్యలోనే తనువు చాలిస్తున్న వారెంతో మంది. అందుకే ఫలితాలు ఎలా ఉన్నా? తల్లిందండ్రులు..
చుట్టూ ఉన్న వాతావరణం అలాంటి వాళ్లకు సానుకూలంగా ఉండాలని..ధైర్యాన్ని కల్పించాలని మానసిక నిపుణులు కోరుతున్నారు. ఈ ఏడాది సోషల్ మీడియా వేదికగా ఈ సందేశం జోరుగా వైరల్ అవుతుంది.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com